

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

2047లో వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటాం. ఏ విధంగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయో ఆలోచించాలి. ప్రపంచంలోని అన్ని దేశాల్లో భారతీయులు ఉన్నారు. మనదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉండాలని కోరుకోవాలి. దేశాభివృద్ధిలో తెలుగుజాతి ప్రముఖ పాత్ర పోషించాలి. 1990లో వచ్చిన ఇంటర్‌నెట్ రివల్యూషన్ వల్ల ప్రపంచంలో పెను మార్పులు వచ్చాయి. మా దూరదృష్టి వల్లే నేడు హైదరాబాద్‌లో ఎక్కువ తలసరి ఆదాయం. విభజన తర్వాత స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2029కు పిలుపు ఇచ్చా. - నారా చంద్రబాబునాయుడు

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2486.3 కి.మీ.**

15-8-2023 నడిచిన దూరం: **10.3 కి.మీ.**

## దేశం, తెలుగు ప్రజల అగ్రస్థానానికి...

# చంద్రబాబు పంచసూత్ర ప్రణాళిక

- విజన్ - 2047 విడుదల
- ఈ శతాబ్దం మనది కావాలి
- సంపద సృష్టితో పేదరికంలేని నవ్యాంధ్ర మన సంకల్పం కావాలి
- ప్రధాన భూమిక యువత వహించాలని చంద్రబాబు పిలుపు
- విశాఖపట్నం నా ప్రియతమ నగరం



2



విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో మంగళవారం సాయంత్రం 2.5 కి.మీ మేర యూనిటీ వాక్‌లో పాల్గొన్న చంద్రబాబు

## తొలిరోజే మంగళగిరిలో

# యువగళం ప్రకంపనలు



భారీగా వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

6

## వచ్చే యేడు కూడా ఎర్రకోటపై... నేనే

రానున్న 5 సంవత్సరాలు దేశానికి స్వర్ణావకాశం ❑ మన కృషి వెయ్యేళ్లపాటు ప్రభావం చూపుతుంది

మణిపూర్ నుంచి శాంతి వార్తలు వస్తున్నాయి ❑ కోవిడ్ అనంతర ప్రపంచంలో భారతవాణి బలంగా వినిపిస్తోంది

పంద్రాగస్టు ప్రసంగంలో... ద్రవ్యోల్బణాన్ని అదుపుచేశామన్న మోడీ



9

లోపలి పేజీల్లో..


విశాఖలో చంద్రబాబు సమైక్యతా యాత్ర 3

నిత్య అసత్యాల నీడన జగన్‌రెడ్డి 8

యాదవుల కులవృత్తిని అవమానిస్తున్న వైసీపీ: అనగాని 8

కొండలపై కొలువుండటం దేవుళ్ళ తప్పా? 9

దళితులపై దాడుల పట్ల జగన్ మౌనం ఎందుకు: వర్ల 11

## దేశం, తెలుగు ప్రజల అగ్రస్థానానికి ...

# చంద్రబాబు పంచసూత్ర ప్రణాళిక



- విజన్ - 2047 విడుదల
- ఈ శతాబ్దం మనది కావాలి
- సంపద సృష్టితో పేదరికం లేని స్వర్ణాంధ్ర మన సంకల్పం కావాలి
- ప్రధాన భూమిక యువత వహించాలని చంద్రబాబు పిలుపు
- విశాఖపట్నం నా ప్రియతమ నగరం

ప్రస్తుత సవాళ్లను ప్రజాహితం కోసం ధీటుగా ఎదుర్కొంటూ.. ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం దీర్ఘకాలిక ప్రణాళికాబద్ధంగా వ్యవహరించటంలో పేరుగాంచారు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు. ఈ దిశలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోసం 'విజన్ 2020', నవ్యాంధ్ర కోసం 'విజన్ 2029' రూపొందించి.. ఆ మేరకు పటిష్టమైన చర్యలు చేపట్టి సత్ఫలితాలను సాధించిన చంద్రబాబు.. దేశం కోసం నేడు మరో అడుగు వేశారు. 'ఇండియా, ఇండియన్స్, తెలుగూస్-విజన్ 2047' పేరుతో భారతదేశం ప్రపంచానికి నాయకత్వం వహించే స్థితికి ఎదగటానికి 5వ్యూహాల (స్ట్రాటజీస్)తో కూడిన దార్శనిక పత్రాన్నివిశాఖపట్నంలో మంగళవారంనాడు విడుదల చేశారు. చంద్రబాబు ఆధ్వర్యంలోని 'గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్' (జీఎఫ్ఎస్‌టీ) ఈ పత్రాన్ని రూపొందించింది. పలు రంగాల ప్రముఖులు, కార్పొరేట్, పర్యావరణ రంగాల ప్రతినిధులు, మాజీ ఉన్నతాధికారులు ఈ ఫోరంలో సభ్యులు. ప్రస్తుత సవాళ్లను ప్రజాహితం కోసం ధీటుగా ఎదుర్కొంటూ.. ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం దీర్ఘకాలిక ప్రణాళికాబద్ధంగా వ్యవహరించటంలో పేరుగాంచారు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు.

దేశం కోసం విశాఖలో విజన్ డాక్యుమెంట్ విడుదల చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని చంద్రబాబునాయుడు అన్నారు. ఈ పట్టణంతో తన గత అనుభవాలను నెమరవేసుకున్నారు. అవినీతి, నేరరహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ ప్రజలతో పాటు,తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని 2047 నాటికి ప్రపంచంలో అగ్రస్థానానికి చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శతాబ్దం మనది కావాలని అందుకోసం అందరూ సమష్టిగా కృషి చేయాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

ఈ ప్రయత్నంలో మహిళలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సముచిత స్థానం కల్పించాలని చంద్రబాబు కోరారు. దేశంలో పెద్దఎత్తున సంస్కరణలను ప్రవేశపెట్టిన వ్యక్తి ప్రధాని పి.వి నరసింహారావు తెలుగువాడు కావడం మనందరికి గర్వకారణమని...అదేవిధంగా పేదల కోసం సంక్షేమాన్ని ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ మన నాయకుడు అవ్వడం మన అదృష్టమన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే విశాఖను ఆర్థిక నగరంగా తీర్చిదిద్దడానికి పటిష్టమైన ప్రణాళికలు అమలు చేశామని చంద్రబాబు గుర్తుచేశారు.

**విజన్ 2047 - డాక్యుమెంట్‌లోని 5 వ్యూహాలను చంద్రబాబు వివరించారు :**

1. గ్లోబల్ ఎకానమీగా భారత ఆర్థిక వ్యవస్థ-ప్రపంచ పౌరులుగా భారతీయులు-బహుళ జాతీయ కంపెనీలుగా భారత కార్పొరేట్లు
2. డెమోగ్రాఫిక్ మేనేజ్ మెంట్ - పీ 4 మోడల్ సంక్షేమం
3. సాంకేతికత, పరిశోధన, సృజనాత్మకత (ఇన్నోవేషన్)-భావి నాయకత్వం
4. ఎనర్జీ సెక్యూర్ ఇండియా - డెమోక్రైజేషన్, డీకార్బనైజేషన్ మరియు డిజిటలైజేషన్
5. వాటర్ సెక్యూర్ ఇండియా

అనుభవరీత్యా ప్రణాళికాబద్ధమైన విధానాలతో, నిర్దిష్ట దార్శనికతతో ప్రపంచానికి నాయకత్వం వహించే స్థోమతను పెంచుకోవాలనే సవాళ్లతో కూడిన లక్ష్యాన్ని పెట్టుకుని భారతదేశం ముందుకు పయనించాలనేది తమఉద్దేశమని చంద్రబాబునాయుడు ఈ దార్శనిక పత్రం తొలి పలుకులో అభిప్రాయపడ్డారు. తన స్వాతంత్ర్య శత వర్షాల సంబరాలు జరుపుకునే 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం ఎదగాలని ఆయన సూచించారు.

ఈ దార్శనిక పత్రంలోని 5 వ్యూహాలకు సంబంధించిన క్లుప్తాంశాలు:

**1.గ్లోబల్ ఎకానమీగా భారత ఆర్థిక వ్యవస్థ..**

- ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ లిఖితం కాబడటం ప్రారంభించబడినప్పటినుంచి క్రీ.శ.1600ల దాక ప్రపంచఆర్థిక వ్యవస్థలో నాల్గోవంతు ఇండియాదే. అయితే.. నేడు ప్రపంచ జీడీపీలో మనది కేవలం 3.4శాతం కాగా.. ప్రపంచ వాణిజ్యంలో మన వాటా 0.35 శాతం మాత్రమే. ఈపరిస్థితి మారి గత వైభవాన్ని తిరిగి పొందాల్సిన వసరముంది.
- గెలవాలన్న మానసికతతో భాగస్వాములందరూ పనిచేయాలి.
- మారుతున్న నైపుణ్యతల డిమాండ్ నేపథ్యంలో.. ఉత్పాదకతను పెంచగలిగిన నైపుణ్యాలు కలిగిన ఉద్యోగార్థులను తయారు చేయటానికి సమర్థవంతమైన విధానాలు చేపట్టాలి.
- సిలబస్‌కు, ఉద్యోగార్హతకు మధ్య ఉన్న అంతరాలను శీఘ్రమే తొలగించాలి.
- ఈ దిశలో చేపట్టే పథకాల అమలును, ఉద్యోగార్హతలను నిరంతరం పరిశీలించి,సమీక్షించి, అవసరమైన మేరకు చర్యలు చేపట్టగలిగే విధంగా ఎంప్లాయిమెంట్ ట్రాకింగ్ సిస్టమ్‌ను రూపొందించాలి.
- కోవిడ్ సమయంలో ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున చేపట్టబడిన వర్క్ ఫ్రం హోం వలన సాధించిన ప్రయోజనాల నేపథ్యంలో హైబ్రిడ్ వర్కింగ్ విధానం ద్వారా ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసకోవటానికి తగు ప్రణాళికలను రూపొందించాలి.
- 5,215 స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన కంపెనీలతో ఇండియాప్రపంచంలోనే ప్రధానస్థానంలో ఉండగా,అటువంటి 4,266 కంపెనీలతో అమెరికా రెండవస్థానంలో ఉంది. అయితే.. అటువంటి అమెరికా కంపెనీల మొత్తం మార్కెట్‌విలువ 44.7 ట్రిలియన్ డాలర్లుకాగా.. భారత కంపెనీల విలువ కేవలం 2.5ట్రిలియన్ డాటర్లు మాత్రమే. ఈభారీ వ్యత్యాసాన్ని తొలగించి మన కంపెనీలను ప్రపంచస్థాయి కార్పొరేట్లుగా మార్చటానికితగు చర్యలు చేపట్టాలి.
- ప్రవాస భారతీయుల ద్వారా పెట్టుబడులు,సాంకేతిక, విజ్ఞానరంగ సమాచారం, ఆర్థిక ప్రగతికి ఇతోధిక మద్దతు పొందే విధానాలను అనుసరించాలి.
- ప్రపంచ వ్యాప్తంగా లభిస్తున్న అవకాశాలను వాడుకుని.. అన్ని దేశాలకు అవసరమైన నిపుణులు,టెక్నాలజీరంగ నాయకులు వ్యాపారవేత్తలను అందించగలిగే స్థోమత పొందటం ద్వారా 2047 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 10 కోట్లు (వంద మిలియన్లు) ప్రవాస భారతీయులు ఉండేట్లుగా నడుచుకోవాలి.
- ప్రపంచంలోనే నెంబర్‌వన్ ఆర్థిక శక్తిగా ఎదిగే ఇండియా 'వసుధైవ కుటుంబకం' సూత్రం మేరకు ప్రపంచవ్యాప్తంగా అందరి హితం కోసం పనిచేయాలి.

**వ్యూహం -2**

**డెమోగ్రాఫిక్ మేనేజ్ మెంట్ మరియు పి-4 సంక్షేమం:**

- సంఖ్యాపరంగా అత్యధిక యువత కలిగిన దేశంగానేకాకనైపుణ్యాలైన శ్రమశక్తితో కూడిన దేశంగా ఇండియాకు ప్రపంచ గుర్తింపు వచ్చింది.
- మన దేశంలో పలురాష్ట్రాల్లోని సంతాన ఉత్పత్తి సామర్థ్యంలో పలు తేడాలున్నాయి. కేరళలో 1.3 కాగా, బీహార్‌లో 3.1గా ఉంది.ఈ వైవిధ్యం నిధుల కేటాయింపు, రాజకీయ ప్రాతినిధ్యం, విద్య మరియు వైద్య వంటి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభావంచూపుతుంది.
- దేశ జనాభాలో తమ వాటాను పెంచుకునే రాష్ట్రాలు అత్యంత తక్కువ తలసరి ఆదాయం కలిగివున్నాయి. 1971లో రాజస్థాన్,జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, బీహార్‌ల జనాభా దేశ జనాభాలో 35.70శాతం కాగా.. 2036కు అది 42.20శాతానికి పెరగనుంది. ఈ పెరుగుదల ప్రభావాన్ని సమగ్రంగా పరిశీలించాలి.
- రానున్న 25ఏళ్లలో పెరగనున్న జనాభాలో 75శాతం నగరాలు,పట్టణాల వ్యాప్తి ద్వారా జరుగనున్నది.నగరాలు, పట్టణాల్లో లభించే మౌలిక వసతులు జీవన ప్రమాణాలను నిర్దేశిస్తాయి కనుక తగు చర్యలు చేపట్టాలి.

**పీ-4 మోడల్**

- ప్రపంచవ్యాప్తంగా ఎన్నోవిలువైన మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణానికి తోడ్పడిన పి-3 మోడల్ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్) విస్తరించి అందులో ప్రజలను భాగస్వాములుగా చేసి వారియొక్క సమగ్ర సంక్షేమానికి ఉపయోగపడుతుంది ఈ మోడల్. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల బలాబలాలను తగురీతిన సమన్వయం చేసుకుని సంపద పంపిణీ ద్వారా పేదలు,ధనికుల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించటానికి ఈ విధానం దోహదపడుతుంది.
- కుటుంబాన్ని ప్రామాణికంగా తీసుకుని..కుటుంబ స్థాయిలోవనరుల లభ్యత, కొరతను అంచనా వేసి..ఆర్థిక అభివృద్ధి ద్వారా లభించే అవకాశాలను గుర్తించి.. ఆయా కుటుంబ సభ్యులు వాటిని అందుకోవటానికి తోడ్పడుతుంది.

**వ్యూహం -3: సాంకేతికత, పరిశోధన, సృజనాత్మకతతో కూడిన వాతావరణం**

- పరిశోధన మరియు అభివృద్ధికి తగు మేరకు నిధులు కేటాయించి.. మనం అభివృద్ధి చేసిన సాంకేతికతలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుని.. విదేశాల నుండి సాంకేతికతను పొందే సాంప్రదాయానికి తెర వేయాలి.
- ప్రభుత్వాలు, పరిశ్రమలు, విద్యా ప్రపంచం భాగస్వామ్యులుగా..తగుఆర్థిక వనరుల సమీకరణతో ఉమ్మడిగా రూపొందించిన పరిశోధన లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలి.
- పోటీ,సృజనాత్మకలతో కూడిన పరిశోధనా వాతావరణంలో కొత్త ఆవిష్కరణలకు సమర్థవంతంగా కృషి చేయాలి.
- పెరుగుతున్న డిమాండ్‌మేరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సరైన వాతావరణంలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి.
- భవిష్యత్తులో ఆర్థిక ప్రగతికి వెన్నెముక అయిన డిజిటల్ సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్న ఇండియా ఈ సాంకేతికతను వ్యవసాయ, లాజిస్టిక్స్, ఇంధన విద్య, మౌలిక రంగాల అభివృద్ధి,మేన్యుఫ్యాక్చరింగ్, ఆర్థిక సేవలు, వినోదం,బయోటెక్నాలజీ వంటిరంగాల శీఘ్ర అభివృద్ధికి ఉపకరించేలా ప్రణాళికలు రచించాలి.

**వ్యూహం -4: ఇంధన భద్రత**

- గత రెండు దశాబ్దాలుగా సగటున దేశ ఆర్థిక వ్యవస్థ 6.8శాతం మేరకు పెరగడంతో ఇంధన డిమాండ్ బాగా పెరిగిపోయింది.
- 2000సంవత్సతరం నుండి పారిశ్రామికరంగం అత్యధికంగా ఇంధనాన్ని వాడుకుంటోంది. దీనికోసం మొత్తం బొగ్గు లభ్యతలో సగం ఈరంగం అవసరాలను తీరుస్తోంది. 2000 సంవత్సరం నుండి జనాభా పెరుగుదల, బలమైన ఆర్థిక వృద్ధి, ఇంటింటికి కరెంటు లభ్యతల ద్వారా దేశ ఇంధన డిమాండ్ రెట్టింపైంది.
- 2040 నాటికి రవాణా రంగం ఇంధన డిమాండ్ రెట్టింపు కానుంది. 2019-40ల మధ్య 17కోట్ల ప్యాసింజర్ కార్లు, 2.5కోట్ల ట్రక్కులు అదనంగా రోడ్లపైకి వస్తాయి.
- నిర్మాణ రంగంలో విద్యుత్‌శాతం భారీగా పెరగనుంది. ప్రస్తుతం ఇంధన అవసరాల్లో పెరుగుతున్న డిమాండ్ 80 శాతం బొగ్గు ద్వారా లభిస్తోంది.
- ఇంధన రంగం ద్వారా విడుదల అయ్యే ఉద్గారాలను 2030 నాటికి 40 శాతం తగ్గించాల్సివుంది. ప్రస్తుతం రాష్ట్రాల వారీగా ఇంధన వినియోగంలో భారీ వ్యత్యాసాలున్నాయి. వాటిని తగ్గించాల్సిన అవసరముంది.
- పలు రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరా కంపెనీల ఆర్థిక దుస్థితి, భూ సేకరణ, గ్రిడ్ కన్జెషన్ మరియు గ్రిడ్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ సమస్యలను పరిష్కరించటానికి సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి.
- స్థానిక ఇంధనోత్పత్తి, స్థానిక వినియోగం, స్థానిక గ్రిడ్ల ఏర్పాట్లపై దృష్టి కేంద్రీకరించాలి.
- సీఎన్జీపై ఆధారపడి నడిచే 30లక్షల వాహనాల్లో 92శాతం కేవలం 4 రాష్ట్రాల్లోనే ఉన్నాయి. సీఎన్ జీ డిస్ట్రిబ్యూషన్ సదుపాయాలను మెరుగుపరచి అసమానతలను తొలగించాలి.
- పునరుత్పాతక ఇంధనంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సరఫరాలపై దృష్టి కేంద్రీకరించాలి.
- విద్యుత్ నెట్‌వర్క్‌ల విశ్వసనీయతను పెంచి, పునరుత్పాదక వనరుల ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ సరఫరాకు అనుగుణంగా ఉండేట్లుగా నేషనల్‌స్మార్ట్ గ్రిడ్‌ను బలిష్టం చేయాలి.
- ఇంధన ఉత్పత్తికి సంబంధించిన పలు విషయాలు, పలు ప్రభుత్వ శాఖలు, ఎజెన్సీల నియంత్రణలో ఉండటం వలన పలుసమస్యలు ఎదురౌతున్నాయి. ఏకీకరణ ద్వారా సమర్థవంతమైన, రంగాలవారీగా నియంత్రించడానికి వీలుగా ఇంధనవిధానాన్ని రూపొందించాలి.



**వ్యూహం-5: నీటి భద్రత**

- ప్రపంచ జనాభాలో 18శాతం వాటా కలిగిన ఇండియా కేవలం ప్రపంచ నీటివనరులలో 4శాతం మాత్రమే లభ్యతపై ఆధారపడి ఉండటంతో ప్రపంచంలోనే నీటిపరంగా అత్యంత సమస్యాత్మకమైన దేశంగా గుర్తించబడింది.
- దాదాపు 45శాతం మంది ప్రజలు నీటి కొరతను ఎదుర్కొంటున్నారు.85శాతం తాగునీటిని, 60 శాతం సాగునీటిని అందించే భూగర్భ జలాలు శీఘ్రంగా తరిగిపోతున్నాయి.
- ఈనేపథ్యంలో నీటి వినియోగ సామర్థ్యాన్ని, నీటి ఉత్పాదకతను పెంచటానికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలి.
- కొత్త ప్రాజెక్టులు మరియు నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి నీటి నిలువ సామర్థ్యాన్ని భారీగా పెంచాలి.
- దేశంలోని 37ప్రధాన నదులను అనుసంధానం చేయటానికి రూపొందించిన నేషనల్ రివర్ లింకింగ్ ప్రాజెక్టును సత్వరం అమలు చేయాలి.
- ఆంధ్రప్రదేశ్‌లో నీటి సమస్యను పరిష్కరించటానికి గోదావరి అదనపు జలాలను కృష్ణాకు మరలించి తద్వారా నీటి కరువుకు గురయ్యే పెన్నా రివర్ బేసిన్ ప్రాంతాలకు తరలించటానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి.
- ఈ ప్రయత్నంలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా నదుల అనుసంధానంలో భాగంగా పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 80 టీఎంసీల గోదావరి జలాలను 174 కిలోమీటర్లు ప్రవహింపజేసి 12 లక్షల ఎకరాల మేరకు కృష్ణా డెల్టా నాగార్జునసాగర్ దిగువప్రాంతాలకు అందించేవిధంగా నిర్మించబడింది.
- నీటి కాలుష్యం ప్రధాన సమస్యగా తయారైంది. పెరుగుతున్న పట్టణీకరణ నీటి కాలుష్యానికి ప్రధాన కారణమవుతోంది. మురికినీటిని శుభ్రంచేసే సామర్థ్యం పలు రాష్ట్రాల్లో వ్యర్థ పదార్థాల తయారీలో సగం కంటే తకకవగా ఉంది. ఈవిషయంపై దేశ వ్యాప్తంగా దృష్టి కేంద్రీకరించాలి.

ఈ దార్శనిక పత్రంలో లేవనెత్తిన విషయాలు,సమస్యల తీవ్రత,అనుసరించాల్సిన విధానాలు నారా చంద్రబాబునాయుడి ఆలోచనలు, ఆశయాల నుండి వెలువడినట్లు జీఎఫ్ఎస్టీ సభ్యులు చివరలో తెలిపారు.



# జాతీయ జెండా ఆవిష్కరించిన చంద్రబాబు



గద్దర్ కుటుంబ సభ్యులకు

## చంద్రబాబు పరామర్శ

హైదరాబాద్ : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రజా గాయకుడు గద్దర్ కుటుంబ సభ్యులను టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పరామర్శించారు. మంగళవారం హైదరాబాద్ అల్వాల్‌లోని గద్దర్ నివాసానికి టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌తో కలిసి చంద్రబాబు వెళ్లారు. గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలంటూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. గద్దర్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ.. గద్దర్‌ను చూస్తేనే ఓ ప్రజా యుద్ధ నౌక గుర్తుకు వస్తుంది. భయమంటే తెలియని వ్యక్తి. పోరాటాలే ఆయన ఊపిరి. అలాంటి వ్యక్తి మరణం బాధాకరం. ఆయన స్ఫూర్తి శాశ్వతంగా ఉంటుంది. ఆ స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు పని చేస్తాం. పేదవాళ్ల సమస్యలు, హక్కులపై గద్దర్ గళమెత్తారు. పేదల హక్కులపై గద్దర్ రాజీలేని పోరాటం చేశారు. గద్దర్ చనిపోయినా.. ఆయన స్ఫూర్తి శాశ్వతం. సమాజహితం కోసం పనిచేసిన వ్యక్తిని కోల్పోయాం. పౌర హక్కుల ఉద్యమాల్లో గద్దర్ పాత్ర మరవలేనిది. ప్రశ్నించే స్వరం మూగబోయింది. ప్రజా చైతన్యంలో మొదట గుర్తొచ్చేది గద్దం. ప్రజా ఉద్యమాలకు గద్దర్ ఊపిరిపోశారు. తెలంగాణ ఉద్యమంలోనూ గద్దర్ ది కీలక పాత్ర. గద్దర్ ను చూస్తే ప్రజా యుద్ధనౌక గుర్తొస్తుంది. గద్దర్ చనిపోయినా ఆయన స్ఫూర్తి ఎప్పటికీ నిలిచి ఉంటుంది. గద్దర్ ఒక వ్యక్తి కాదు. ఆయనొక వ్యవస్థ. నిరంతరం ప్రజల పోరాటంతోనే బతికిన వ్యక్తి గద్దర్. గద్దర్ స్ఫూర్తిని భావితరాలకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. గద్దర్ ఆశయాలను కొనసాగించేలా మా కార్యాచరణ ఉంటుంది. నేను అనేకసార్లు గద్దర్‌తో కలిసి పనిచేశానని చంద్రబాబు అన్నారు.







హైదరాబాద్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి మిఠాయిలు పంచారు.

### ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అమరావతి: భారత దేశం 77 వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా రాష్ట్ర, దేశ ప్రజలకు చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలం మన స్వాతంత్ర్య భారతం. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు, అద్భుతమైన దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతున్నాను. అసమానతలు తొలగించి, పేదరికం రూపుమాపి తిరుగులేని శక్తిగా భారత్‌ను తీర్చిదిద్దేందుకు స్పష్టమైన విజన్‌తో ప్రయాణం చేయాల్సిన అవసరం ఉంది. తద్వారా 2047 నాటికి భారత్ ప్రపంచ శక్తిగా ఆవిర్భవిస్తుందన్నారు.

# చంద్రబాబు విజన్‌కు అందరం మద్దతివ్వాలి

- ఆయన ఆలోచనలకు అనుగుణంగా నడుచుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయన్న వర్ల
- టీడీపీ జాతీయ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకం ఆవిష్కరించిన పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి ఆలోచనలకు అనుగుణంగా మనమందరం నడుచుకోవాలి.. ఆయన అడుగులో అడుగు వేయాలి.. ఆయన మాటలకు మద్దతిస్తూ ముందుకు నడవాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవవేడుకల్లో భాగంగా వర్ల రామయ్య, ఎమ్మెల్సీ అశోక్‌బాబులు జండావందనం చేశారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ... చంద్రబాబు కొన్ని కారణాలవల్ల రాలేకపోయి ఇక్కడ జాతీయపతాకాన్ని ఆవిష్కరించే అవకాశాన్ని తనకిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. దాదాపు 200 సంవత్సరాలపాటు బ్రిటీష్ ముష్కరులు దేశాన్ని పాలించారు. వారందరూ భారతీయులను బానిసలుగా చూశారు. స్వాతంత్ర్యం కావాలని ఎందరో మహానుభావులు ప్రతిఘటించారు. అహింసా సిద్ధాంతంతో ఒక చిన్న బొట్టు రక్తం కూడా కింద రాలకుండా బ్రిటీష్ ముష్కరులను మహాత్మా గాంధీ తరిమికొట్టారు. ఆనాడు దేశమంతా ఒక్క మాట మీద నడిచింది. ఒక్కబాటలో నడిచింది. ఆత్మ బలిదానాలకైనా దేశ పౌరులు సిద్ధంగా వున్నారని చాటారు. నేడు జాతీయంగా, అంతర్జాతీయంగా భారతదేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. దళిత వర్గాలకు స్వతంత్ర్యం లభించలేదనిపిస్తోంది. ప్రభుత్వ విధానాలు మారాలి. ప్రభుత్వాలు పెత్తనం చెలాయించే విధానం మారాలి.ప్రజాస్వామ్య ప్రభుత్వం కావాలి. ప్రజల ఇష్టాల మేరకు నడిచే ప్రభుత్వం కావాలి. కొన్ని కులాలు, మతాలు, జాతులను ఇబ్బందులు పెట్టాల్సిన అవసరంలేదు. అన్ని పార్టీలు ప్రజాస్వామ్యానికి మద్దతు పలకాలి. టీడీపీ అధినేత చంద్రబాబు నేడు విశాఖలో విజన్ డాక్యుమెంట్ విడుదల చేయబోతున్నారు. ప్రపంచ దేశాల్లో మన ప్రాభవం పెరిగేలా విజన్ డాక్యుమెంట్‌ని రిలీజ్ చేయబోతున్నారు. చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా మనమందరం నడుచుకోవాలి. ఆయన అడుగులో అడుగు వేయాలి, ఆయన మాటలకు మద్దతిస్తూ ముందుకు నడవాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. 2047 విజన్ డాక్యుమెంట్ ఫలితాలు వచ్చే తరాలు అనుభవిస్తాయని వర్ల పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు స్వామిదాసు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం చౌదరి,లక్ష్మీపతినాయుడు, టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, ఆహ్వాన కమిటీ కన్వీనర్ జనాబ్ హాజి షేక్ హసన్ బాషా, టీడీపీ న్యాయ విభాగం పారం కిశోర్, కృష్ణ, రేవతి, నీరు-చెట్టు విభాగాధిపతి పీరయ్య, ఎస్‌సి సెల్ అఖిల్, హెచ్ఆర్‌డీపీ మెంబర్ ఎస్‌పి సాహెబ్, టీడీపీ నేతలు పులి చిన్నా, హుసేన్, చిన్న బాజీ, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి, మాదకద్రవ్యాలపై పోరాడాలి

- యువతకు నందమూరి బాలకృష్ణ పిలుపు
- బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హైదరాబాద్: నేడు దేశాన్ని పట్టి పీడిస్తు న్న పలు జాడ్యాలైన అవినీతి, అలసత్వం, మాదక ద్రవ్యాల వినియోగంపై యువత రం పోరాడాలని ప్రముఖ సినీనటుడు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ పిలుపు ఇచ్చారు. దేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ను హైదరాబాద్‌లోని సవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ జాతీయ జెండాను ఎగుర వేసి జాతీయ గీతాలాపనతో జెండా వందనం చేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారి నుద్దేశించి బాలకృష్ణ మాట్లాడుతూ దేశంలో నెలకొన్న పలు జాడ్యాలైన అవినీతి, యువతను పీడిస్తున్న మాదక ద్రవ్యాలు, అలసత్వం లాంటి వాటిపై పోరాడాలని పిలుపునిచ్చారు. భారత దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలన్నారు. ఎందరో మహానుభావులు, విప్లవకారులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని వారు చేసిన త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వేచ్ఛావాయువులు లభించాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజులలో తిండి గింజలకు ఇబ్బంది పడే రోజు నుండి నేడు చంద్రునిపై స్వయంగా కాలూనే స్థాయికి భారత దేశం ఎదిగిందని పేర్కొన్నారు. దేశానికి ఎందరో మహనీయులు సేవలు అందించారని వారిలో ఒకరైన తన తండ్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన ఈ సంస్థ గత 23 సంవత్సరాలుగా ఎందరో పేద క్యాన్సర్ రోగులకు నిరంతరాయంగా సేవలు అందిస్తోందన్నారు. భవిష్యత్తులోనూ ఈ పంథాలో కొనసాగడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ 77వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు దేశ ప్రజలందరికీ ముఖ్యంగా తెలుగువారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్యాన్సర్ పై పోరాడుతున్న చిన్నారులు, వైద్యులతో కలసి మువ్వన్నెల బెలూన్లను గాలిలో ఎగుర వేశారు. తర్వాత కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు, రోగులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమాలలో డాక్టర్ సంస్థ సీఈఓ వి ప్రభాకర రావు, మెడికల్‌డా. మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టీఎస్ రావు, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కల్పనా రఘునాథ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఫణికోటేశ్వర రావలతో పాటూ పలువురు మెడికల్ విభాగాధిపతులు, వైద్యులు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్ విద్యార్థి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# మంగళగిరి నియోజకవర్గంలో దుమ్మురేపిన యువగళం

## అడుగడుగునా యువనేతకు నీరాజనాలు పట్టిన జనం | నేడు డాన్‌బాస్కో స్కూలు వద్ద యువతతో హలో లోకేష్



మంగళగిరి: రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా పాదయాత్ర చేస్తున్న యువనేత నారా లోకేష్‌కు సొంత అసెంబ్లీ నియోజకవర్గం మంగళగిరిలో అపూర్వ ఆదరణ లభించింది. 185వ రోజు యువగళం పాదయాత్ర నిడమర్రు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభం కాగా, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయజెండాను చేతబట్టి యువగళం రథసారధి నారా లోకేష్ ఫ్రీడమ్‌వాక్‌లో పాల్గొన్నారు. ఆయనకు సంఘీభావంగా వేలాది ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు మువ్వన్నెల జెండాలతోపాదయాత్రలో పాల్గొన్నారు. మంగళగిరి పట్టణంలో యువగళం పాదయాత్ర దుమ్మురేపింది. అడుగడగునా మహిళలు యువనేతకు దిష్టితీస్తూ, హారతులిస్తూ నీరాజనాలు పట్టారు. లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా భారీగా మంగళగిరి ప్రజలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. భారీ గజమాలతో నాయకులు, కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. రైల్వే గేట్ వద్ద ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు చేశారు. గజమాలలు, సంప్రదాయ నృత్యాలతో హోరెత్తించారు. లోకేశ్ పాదయాత్ర మంగళగిరి గౌతమబుద్ధ రహదారి కిటకిటలాడింది. యువనేతను చూసేందుకు జనం పెద్దఎత్తున రోడ్ల వెంట బారులుతీరారు. యువనేతతో ఫోటోలు దిగేందుకు యువతీ యువకులు పోటీపడ్డారు. యువనేత పాదయాత్రతో మంగళగిరి ప్రధాన రహదారి జనసంద్రంగా మారింది. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు వింటూ లోకేష్ ముందుకు సాగారు. నిడమర్రు శివారు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర...బేతపూడి బాపూజీనగర్, మంగళగిరి రైల్వేగేట్, మార్కెట్‌యార్డు, పాతబస్టాండు, మున్సిపల్ ఆఫీసు, ఆర్టీసీ బస్టాండు, నవులూరు రోడ్డు మీదుగా యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు వద్ద విడిది కేంద్రానికి చేరుకుంది. 185వరోజు యువనేత నారా లోకేష్ 10.3 కి.మీ.ల మేర పాదయాత్ర సాగించారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2486.3కి.మీ.ల మేర పూర్తయింది. యువగళంలో భాగంగా బుధవారం సాయంత్రం యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు వద్ద యువతతో హలో లోకేష్ పేరిట ప్రత్యేకకార్యక్రమం నిర్వహించనున్నాను.

### పదవీకాలం ముగుస్తున్నా స్టిక్కర్ల బతుకేనా... అభివృద్ధి అంటే రంగులు వేసుకోవడమేనా?!

నిడమర్రులో టిడ్కో గృహాల వద్ద సెల్ఫీ దిగిన లోకేష్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇవి రాజధాని పరిధిలోని నిడమర్రులో పేదలకోసం గత టిడిపి ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలు. పేదలకు కొత్తగా ఇళ్లు కట్టడం చేతగాని జగన్ మేం నిర్మించిన ఇళ్లకు మాత్రం వైసిపి రంగులేసుకున్నారు. నాలుగేళ్ల వైసిపి పాలనలో చేసిందేమైనా ఉంది అంటే అది స్టిక్కర్లు వేసుకోవడమే. కూల్చివేతలు మినహా పదవీకాలం ముగిసేలోపు ప్రజలకోసం నేను ఫలానా మంచి పని చేశానని ఒక్కటైనా చూపించగలరా? ఇంకా ఎంతకాలం ఈ స్టిక్కర్ల బతుకు జగన్మోహన్ రెడ్డీ?! మేము కట్టిన టిడ్కో ఇళ్ల దగ్గర కనీసం మౌలిక వసతులు కల్పించడం జగన్ ప్రభుత్వానికి చేతకాలేదని యువనేత లోకేష్ దుయ్యబట్టారు.

### విజనరీ పాలనకు "అమృత" సాక్ష్యం!

అమరావతిలోని అమృత యూనివర్సిటీ వద్ద సెల్ఫీ దిగిన లోకేష్ జగన్ ప్రభుత్వంపై వాగ్బాణాలు సంధించారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఉన్నత విద్యకోసం పొరుగు రాష్ట్రాల బాట పట్టకూడదన్న ఉద్దేశంతో జాతీయస్థాయిలో పేరెన్నికగన్న అమృత విశ్వ విద్యాలయాన్ని గత ప్రభుత్వంలో అమరావతికి తీసుకొచ్చాం. దీంతోపాటు విట్, ఎస్ఆర్ఎం లాంటి ప్రఖ్యాత విద్యాసంస్థలను కూడా ఆనాడు రాష్ట్రానికి రప్పించాం. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆ విద్యాలయాలకు వెళ్లేందుకు కనీసం రహదారి సౌకర్యం లేకుండా రోడ్డును తవ్వేసి విద్యార్థులను ఇబ్బందుల పాల్జేస్తున్నాడు. విధ్వంసమే ఎజెండాగా సాగుతున్న జగన్ ఏలుబడిలో రాష్ట్రంనుంచి వెళ్లిపోవడమే తప్ప కొత్తగా ఒక్క పరిశ్రమగానీ, విద్యాసంస్థగానీ వచ్చింది లేదు. విజనరీ పాలనకు, విధ్వంసకుడి అరాచకానికి సాక్షీభూతంగా నిలుస్తోంది ప్రజా రాజధాని అమరావతి అని లోకేష్ వ్యాఖ్యానించారు.





















# తొలిరోజే మంగళగిరిలో యువగళం ప్రకంపనలు

## భారీగా వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

మంగళగిరి: మంగళగిరి నియోజక వర్గంలో యువనేత నారా లోకేష్ పాద యాత్ర అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. యువ నేత లోకేష్ నియోజకవర్గంలోకి అడుగు పెట్టిన తొలిరోజే పెద్దఎత్తున వైసిపి నాయకులు ఆపార్టీని వీడి టీడీపీలో చేరారు. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు క్యాంప్ సైట్‌లో వైసిపి నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు లోకేష్ పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 500కుపైగా కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ... ఎమ్మెల్యే ఆర్కే తమను స్వార్థ ప్రయోజనాలకోసం వాడుకొని, ఎటువంటి గుర్తింపు ఇవ్వకుండా గాలికొదిలేశాడని తెలిపారు. అక్కడ తమకు ఎటువంటి గుర్తింపు లేకపోవడంతో నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయలేకపోయామని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం తామంతా యువ నేత లోకేష్ సారధ్యంలో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు వారు పేర్కొన్నారు.

**ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ...**

వైసీపీ స్వార్ధపూరిత రాజకీయాలకు వందలాది కుటుంబాలు బలయ్యాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో పసుపుజెండా ఎగరేయడానికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని కోరారు. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, అన్నివర్గాలకు సమన్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన తెలుగుదేశంపార్టీ ఎల్లప్పుడూ నిలబడుతుందని అన్నారు. నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యతనిచ్చి అన్నివిధాలా అండగా నిలుస్తామని భరోసానిచ్చారు. వైసీపీని వీడి తెలుగుదేశంపార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందించారు.

నిడమర్రు గ్రామానికి చెందిన వైసీపీ కీలక నేత గాదె లక్ష్మారెడ్డి, వారి అనుచరులు, చినకాకానికి చెందిన మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ సుంకర రఘుపతిరావు, పెదవడ్లపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు నాగళ్ల శ్రీధర్, కురగల్లు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున వైసిపి కార్యకర్తలు టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మంగళగిరి మండలం నిడమర్రు గ్రామానికి చెందిన 100కుటుంబాలు, చినకాకాని గ్రామానికి చెందిన 100 కుటుంబాలు, పెదవడ్లపూడి గ్రామానికి చెందిన 100 కుటుంబాలు, కురగల్లు గ్రామానికి చెందిన 150కుటుంబాలు, నీరుకొండ కు చెందిన 20 కుటుంబాలు, బేతపూడి కి చెందిన 10 కుటుంబాలు, మంగళగిరి 28 వ వార్డు కి చెందిన 20 కుటుంబాలు ఉన్నాయి.











## మా సమస్యలు పరిష్కరించండి: దుగ్గిరాల పసుపురైతులు

మంగళగిరి నియోజకవర్గంనిడమర్రు సెంటర్ లోదుగ్గిరాలకు చెందిన పసుపు రైతులు నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం అందించారు. గతంలో దేశవాళీ టేకూరిపేట రకం విత్తన పంటకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉండి, రైతులు, వ్యాపారులకు లాభదాయకంగా ఉండేది.కాలక్రమంలో ఆ రకం పంట అంతరించి, పసుపుపంట విస్తీర్ణం కూడా తగ్గిపోయింది.సేలంరకం పసుపువిత్తనాలు మాకు అందుబాటులోకి తెచ్చినట్లయితే ఇతర రాష్ట్రాల మాదిరిగా మాకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశం ఉంది. గతంలో హార్టికల్చర్ శాఖ తరపున హెక్టారుకు రూ.12500 సబ్సిడీ అందించేవారు.2020లో తర్వాత ఎటువంటి రాయితీలూ రావడం లేదు. ఆర్బీకేల్లో వైసీపీకి అనుకూలంగా ఉన్నవారి పంటలు మాత్రమే నమోదు చేస్తున్నారు.ఈ-నామ్ టెండర్ విధానం వల్ల రైతులు అవగాహనలేక పసుపును మార్కెట్ యార్డ్ కు తీసుకురావడం లేదు.ఓపెన్ ఆప్షన్ లేకపోవడంతో దళారుల ప్రమేయంతో పసుపు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.గతంలో దుగ్గిరాలలో 12వరకు పసుపు పరిశ్రమలు ఉండేవి. ప్రస్తుతం సరిగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో యంత్రసామాగ్రి దెబ్బతిని, కేవలం నాలుగైదు యూనిట్లు మాత్రమే నడుస్తున్నాయి.మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించండి.



**అన్ని విధాలా ఆదుకుంటాం**

వ్యవసాయంపై అవగాహన లేని ముఖ్యమంత్రి కారణంగా రాష్ట్రంలో రైతాంగం నానా అగచాట్లు పడుతున్నారు.రైతులకు అవసరమైన విత్తనాలను కూడా సరఫరా చేయకపోవడం ఈ ప్రభుత్వ దివాలాకోరు తనానికి అద్దం పడుతోంది.టిడిపి అధికారంలోకి వచ్చాక పసుపుపంటకు హార్టికల్చర్ సబ్సిడీలను అందిస్తాం.రైతులు కోరుకుంటున్న విధంగా సేలం రకం విత్తనాలను అందుబాటులోకి తెస్తాం.నాణ్యమైన విద్యుత్ తోపాటు పసుపు పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తాం.మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసి రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు తీసుకుంటాం.

## ఆర్థిక సంఘం నిధులు తిరిగి ఇప్పించాలి: గుంటూరు జిల్లా సర్పంచులు

నిడమర్రు క్యాంప్ సైట్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లా సర్పంచ్‌లు యువనేత లోకేష్‌ను కలిసి వినతిత్రం సమర్పించారు. ప్రభుత్వం కొల్లగొట్టిన 14, 15 ఆర్థిక సంఘం నిధులు తిరిగి ఇప్పించేలా చొరవ తీసుకోవాలని కోరారు. పంచాయతీ రాజ్ శాఖా మంత్రిగా లోకేష్ తీసుకొచ్చిన ఎన్నో సంస్కరణలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక పంచాయతీల అభివృద్ధిపై మ్యానిఫెస్టో పొందుపర్చాలని కోరారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల కుటుంబ సభ్యులకు ఏడాదిలో ఒక రోజు తిరుమల బ్రేక్ దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**పంచాయతీలకు గత వైభవం తెస్తాం**

పంచాయితీల అభివృద్ధికి అదనపు నిధులు ఇవ్వకపోగా, పంచాయితీలకు ఫైనాన్స్ కమిషన్ లు ఇచ్చిన 9వేల కోట్లను జగన్ ప్రభుత్వం దొంగిలించడం దారుణమని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనపు నిధులు కేటాయించి, గతవైభవం తెస్తామని చెప్పారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న సర్పంచ్‌లకు లోకేష్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.





# ఆందోళనకరంగా దాడులు, అత్యాచారాలు: మంగళగిరి మహిళలు

మంగళగిరి రైల్వేగేటు వద్ద నియోజకవర్గ మహిళలు యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇటీవల మహిళలపై జరుగుతున్న అత్యా చారాలు, హత్యలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మహిళల రక్షణ కు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. చదువుకునే ఆడపిల్లలు, యువతులకు ప్రత్యేక హాస్టల్స్ ఏర్పాటు చేయాలి.నిరుద్యోగ యువతులకు ఉద్యోగాలు కల్పించి, నిరక్షరాస్యులకు ఉపాధి కల్పించాలి. ఒంటరి మహిళా ఫించన్లు అమలు చేయాలి. మద్యాన్ని నియంత్రించి, గంజాయి విక్రేతలపై చర్యలు తీసుకోవాలి. మహిళలు సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మంగళగిరిలో జరుగుతున్న స్త్రీశక్తి కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి.పరిశ్రమల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి. నిత్యవసర సరుకుల ధరలు, గ్యాస్ ధరలను అదుపుచేయాలి.

### ఆడపిల్లల వైపు కామాంధులు కన్నెత్తి చూడాలంటేనే భయపడేలా చేస్తాం

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణ కరువైంది. శాంతిభద్రతల నిర్వహణలో వైసీపీ ప్రభుత్వ ఘోర వైఫల్యం కారణంగా మహిళలపై అత్యాచారాలు, లైంగిక దాడులు నిత్యకృత్యమయ్యాయి.నాలుగేళ్లలో మహిళలపై 52,587 నేరాలు జరిగాయి. ప్రతి గంటకు రెండు నేరాలు నమోద వుతూ మహిళల భద్రత గాలిలో దీపంగా మారింది.సీఎం ఇంటి సమీపంలో అత్యా చారం జరిగినా గ్యాంగ్ రేప్ జరిగిన ఈ ముఖ్యమంత్రికి పట్టడం లేదు.టీడీపీ వచ్చాక ఆడపిల్లల వైపు కామాంధులు కన్నెత్తి చూడాలంటేనే భయపడేలా చేస్తాం. గంజాయి సరఫరా దారులు, విక్రేతలపై ఉక్కుపాదం మోపుతాం. మహాశక్తి కార్య క్రమం అమలుద్వారా మహిళలకు ఆర్థిక చేయూతనిస్తాం. నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చి, ప్రతిఏటా 3 గ్యాస్ సిలెండర్లను ఉచితంగా అందిస్తాం.మహిళలకు ప్రత్యేక రాయితీలను అందజేసి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం.





## ప్రార్థనలు చేసుకోవడానికి స్థలాలు సరిపోవడం లేదు: మంగళగిరి ముస్లింలు

మంగళగిరి పాతబస్టాండు వద్ద ముస్లిం మైనారిటీలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.రంజాన్, బక్రీద్ పండుగల రోజున ప్రార్థనలు చేసుకోవడానికి స్థలాలు సరిపోవడం లేదు. స్మశాన వాటికకు కూడా స్థలం సరిపోక ఇబ్బందులు పడుతున్నాం. ప్రార్థన స్థలాలు, స్మశానం, కమ్యూనిటీ హాలు, షాదీఖానాల కోసం 5 ఎకరాల స్థలం కేటాయించాలి. ముస్లింలు ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నారు..చేతివృత్తులు, ఇతర వ్యాపారాలు చేసుకోవడానికి ఆర్థిక సాయం అందించాలి.ముస్లింలు వ్యాపారాలు చేసుకోవడానికి షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించాలి.

### 5ఎకరాల స్థలం కేటాయిస్తాం

జగన్మోహన్ రెడ్డికి ముస్లిం మైనారిటీల ఆస్తులపై ఉన్న శ్రద్ధ... వారి సంక్షేమంపై లేదు.వైసిపి అధికారంలోకి వచ్చాక వేలకోట్ల రూపాయల వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయి.మసీదు ఆస్తుల పరిరక్షణ కోసం ప్రయత్నించిన ఇబ్రహీంను నర్సరావుపేటలో దారుణంగా నరికిచంపారు.టీడీపీ అధికారంలోకి రాగానే మంగళగిరిలో ముస్లింలు కోరిన విధంగా 5ఎకరాల స్థలం కేటాయిస్తాం.ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుద్వారా ముస్లింలకు సబ్సిడీ రుణాలు అందజేసి ఆర్థిక చేయూతనిస్తాం.మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో ముస్లింలకు షాపులకు కేటాయిస్తాం.

## అన్ని రంగాల్లో వెనుకబడ్డాం: కృష్ణబలిజ సంక్షేమసంఘం ప్రతినిధులు

మంగళగిరి మున్సిపల్ ఆఫీసు వద్ద ఎపి కృష్ణబలిజ సంక్షేమ సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.రాష్ట్రంలో కృష్ణబలిజ కులస్తులు అన్ని రంగాల్లో వెనుకబడ్డారు.సంచారజాతులుగా పిలువబడుతున్న మేం అభివృద్ధి దూరంగా ఉన్నాం.ఆర్థికంగా వెనుకబడటంతో పాటు అన్నివిధాలా మేం అన్యాయానికి గురయ్యాం.1970లో అనంతరామన్ కమిషన్ మా కులాలపై సరైన రిపోర్టును ఇవ్వకుండా అన్యాయం చేసింది.బిసీ(డి) గ్రూపు 15వ వరుసలో మా జాతులను చేర్చడంతో తీవ్రంగా నష్టపోయాం.మీరు అధికారంలోకి వచ్చాక మా జాతులకు న్యాయంచేయండి.

### ఆర్థిక స్వావలంబనకు చేయూతనిస్తాం

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వెనుకబడిన వర్గాలను తీవ్ర నిర్లక్ష్యం చేశారు.కులానికొక కుర్చీలేని కార్పొరేషన్ ను ఏర్పాటుచేసి దారుణంగా మోసం చేశాడు.బిసిలకు మాత్రమే ఖర్చుచేయాల్సిన రూ.75,790 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారు.టీడీపీఅధికారంలోకి వచ్చిన వెంటనే సంచార జాతులుగా ఉన్న కృష్ణబలిజ కులస్తుల ఆర్థిక స్వావలంబనకు చేయూతనిస్తాం.సబ్సిడీ రుణాలను అందజేసి చిరువ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పిస్తాం.బిసి జనగణన ద్వారా ఆయా వర్గాల జనాభాను గుర్తించి తగువిధంగా న్యాయం చేస్తాం.అధికారంలోకి వచ్చాక ఇల్లులేని వారికి పక్కాగృహాలు నిర్మించి ఇస్తాం.

## గుర్తింపు కార్డులివ్వాలి: టూవీలర్ మెకానిక్ వర్కర్స్ ప్రతినిధులు

మంగళగిరి నవులూరు రోడ్డులో టూవీలర్ మెకానిక్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.రాష్ట్రంలో 8లక్షల మంది టూవీలర్ మెకానిక్ లు ఉన్నారు. అందరికీ గుర్తింపు కార్డులివ్వాలి. టూవీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలి. గుర్తింపుకార్డు ఉన్న ప్రతి మెకానిక్‌కి ప్రమాద బీమా, వైద్య సదుపాయం అందించాలి.మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మెకానిక్ లకు శిక్షణ ఇప్పించాలి. మెకానిక్ లు స్వయం ఉపాధి ద్వారా నిలదొక్కుకు నేందుకు అవసరమైన ఆర్థిక చేయూత నందిం చాలి. కార్మికశాఖ ద్వారా గుర్తింపు పొందిన, లైసెన్స్ ఉన్న ప్రతి మెకానిక్ కు సబ్సిడీ రుణాలు రూ.3లక్షలు అందించాలి.55ఏళ్లు దాటిన పేద మెకానిక్ లకు వెల్ఫేర్ బోర్డు ద్వారా నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలి.

### గుర్తింపు కార్డు, ప్రమాద బీమా, వైద్యబీమా సౌకర్యం కల్పిస్తాం

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్నివర్గాల మాదిరిగానే ఆటోమొబైల్ రంగం కూడా కుదేలైంది. పెరిగిన పెట్రోలు ధరలతో టూవీలర్స్ అమ్మకాలు గణనీయంగా తగ్గిపోయి, మెకానిక్ లకు పనిలేకుండా పోయింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక అధునాతన వాహనాలపై మెకానిక్ లకు శిక్షణ ఇచ్చి, ఉచితంగా టూల్ కిట్స్ అందజేస్తాం. ప్రతి మెకానిక్ కు గుర్తింపు కార్డుఅందజేసి,ప్రమాద బీమా,వైద్యబీమా సౌకర్యం కల్పిస్తాం.సొంతంగా మెకానిక్ షాపులు పెట్టుకునేవారికి సబ్సిడీ రుణాలు అందజేస్తాం.













# నిత్య అసత్యాల నీడన జగన్‌రెడ్డి

- తండ్రి వైఎస్ఆర్ నెలకు పింఛన్ కేవలం 100 రూపాయలే ఎందుకిచ్చారు?
- దాన్ని చంద్రబాబు రెండు వేలకు పెంచటం ఘనంకాదా?
- పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేయటం వికేంద్రీకరణా?
- 97 శాతం హామీలను చెప్పిన మేరకు అమలు చేశావా?
- ఒక అబద్ధం వంద సార్లు చెబితే నిజం కాదు ముఖ్యమంత్రీ!

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తాను చెప్పిందేదీ పూర్తిస్థాయిలో చేయదని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు స్పష్టంగా తెలిసిపోయింది. అయినా.. ప్రజలను మభ్యపెట్టటానికి చెప్పిన అబద్ధమే వంద సార్లు వల్లెవేస్తాడు. ప్రజలు అమాయకులని ఆయన ప్రగాఢ విశ్వాసం. అధికారాంతమున ఈ వైఖరి మరీ ముదిరి పాకాన పడింది. 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కూడా అదే అబద్ధాలు, ఆరోపణల పర్వం.

మంగళవారంనాడు జాతీయ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి వల్లెవేసిన అబద్ధాల పురాణం.. వాటికి సంబంధించిన వాస్తవాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

**ఆరోపణ 1:** మున్నెన్నడు లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమం అమలు చేస్తున్నాం.

**వాస్తవం:** అధికారంలోకి వచ్చినప్పటినుంచి సంక్షేమ పథకాలు తనతోనే ప్రారంభమైనట్లు బిల్డప్ ఇస్తున్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా పేదల సంక్షేమం కోసం కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తే.. దాన్ని మరింత విస్తృత పరచి, అభివృద్ధితో సమన్వయం చేసుకుని చంద్రబాబు కొనసాగించారు. పేదల కందించే సంక్షేమ రాశి కాలాన్ని బట్టి, పెరుగుతున్న వనరులను బట్టి, ముఖ్యమంత్రి చిత్తశుద్ధిని బట్టి పెరుగుతూ ఉంటుంది. తనతండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నెలకు పింఛను కేవలం వంద రూపాయలే ఇస్తే.. చంద్రబాబు దాన్ని ఇరవై రెట్లు పెంచలేదా? గత నాలుగు సంవత్సరాలుగా జగన్‌రెడ్డి పెంచింది కేవలం రూ.750 మాత్రమే కదా? చంద్రబాబు బడ్జెట్ కంటే జగన్ బడ్జెట్ సంవత్సరానికి రూ.75వేల కోట్లు పెరిగితే.. ఆ ప్రకారం నెలవారీ పింఛన్‌ను జగన్‌రెడ్డి ఎందుకు పెంచలేదు? ప్రభుత్వ లెక్కలమేరకే 2018-19లో చంద్రబాబు సంక్షేమంపై ఖర్చు పెట్టిన దాని కంటే.. 2021-22లో జగన్‌రెడ్డి వ్యయం చేసిందితక్కువే.చంద్రబాబు పలు వర్గాల కోసం అమలు చేసిన దాదాపు వంద సంక్షేమ పథకాలను రద్దుచేసి.. నిస్సిగ్గుగా మున్నెన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అమలు చేస్తున్నాననటం వాస్తవ విరుద్ధం కాదా?

**అబద్ధం 2:** పవిత్రంగా భావించే మేనిఫెస్టోలోని అంశాల్లో 99.05శాతం అమలు చేశాను.

**వాస్తవం:** జగన్ నవరత్నాల్లోని 40హామీల్లో 39కి సంబంధించి ముఖ్యమంత్రి చెప్పిన మేరకు చేయలేదని తెలుగుదేశం ఒకవాస్తవ పత్రాన్ని విడుదలచేసి.. నవరత్నాలను నవమోసాలుగా అభివర్ణిస్తే.. మంత్రుల అరుపులు, కేకలు తప్ప సరైన సమాధానం ఇవ్వలేక పోయింది జగన్‌రెడ్డి ప్రభుత్వం. అయినా 99.05 శాతం హామీలు అమలు చేశామని స్వాతంత్ర్యదినోత్సవం నాడు పేదలను మభ్యపెట్టడానికి కొనసాగిన జగన్ కుటిల యత్నం. మద్యనిషేధం 3 విడతల్లో అమలు చేస్తానని.. రివర్స్ గేర్ వేసి జగన్‌రెడ్డి ఎక్కువఅమ్మటం లేదా?




పేదలకు 30లక్షల పక్కా ఇళ్లు ఎక్కడ మునిగిపోయాయో ఎవరికీ తెలియదు. అమ్మఒడిలో ప్రతి తల్లి దగ్గర నుంచి సంవత్సరానికి 2లక్షలు లాక్కుంటున్న జగన్‌రెడ్డి.. అన్న హామీల్లో ఇదే తీరు.

**అబద్ధం 3:** 50 నెలల్లోనే గ్రామస్వారాజ్యం తెచ్చాం.

**వాస్తవం:** గ్రామ పంచాయతీ వ్యవస్థను ధ్వంసం చేసి,ప్రజలచేత ఎన్నుకోబడిన సర్పంచులను పక్కన కూర్చోబెట్టి సచివాలయ కార్యదర్శులు, వలంటీర్ల ద్వారా సమాంతర వ్యవస్థను నడుపుతూ.. తనపార్టీ ఎమ్మెల్యేలు,సర్పంచులే నిరసనలు తెలిపేలా చేసి.. ఈ నిర్వాకాన్ని గ్రామస్వరాజ్యం అనటం ముఖ్యమంత్రికే చెల్లు... ఫైనాన్స్ కమిషన్ ద్వారా పంచాయతీలకు వచ్చే నిధులను దారి మళ్లించటం గ్రామ స్వరాజ్యమా?

**అబద్ధం 4:** పెత్తందారీ భావజాలంపై యుద్ధం చేస్తున్నాం.

**వాస్తవం:** తాత వైఎస్ రాజారెడ్డి పెత్తందారీ తనాన్ని అనువంశికంగా అందిపుచ్చుకుని.. పేదలను కూడా తన దోపిడికి వస్తువులుగా మార్చుకుని.. నాసిరకం జే బ్రాండ్ మద్యాన్ని మూడురెట్లు రేట్లు పెంచి విచ్చలవిడిగా అమ్ముకుని..క్యాష్ పేమెంట్ల పేరుతో ప్రతి సాయంత్రం కోట్ల మేరకు తాడేపల్లి ప్యాలెస్‌లో కౌంటింగ్ మిషన్లద్వారా లెక్కలు చూసుకుని చిరునవ్వులు చిందించే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పెత్తందారీలకే పెత్తందారి కాదా?

**అబద్ధం 5:** మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తున్నాం.

**వాస్తవం:** అమ్మఒడిలో మోసం.. సున్నా వడ్డీలో మోసం.. లేని దిశ చట్టం పేరుతో వంచన.. ప్రతిరోజు మహిళలపై దాడులు, అత్యాచారాలు, సామూహిక అత్యాచారాలు.. నాసిరకం మద్యం అమ్మి కుటుంబాల్లో చిచ్చులు.. ఇవన్నీ మహిళా సాధికారతకు నిదర్శనాలా? అమ్మ, చెల్లెలిని రాజకీయ ప్రయోజనం కోసం వాడుకొని వదిలేసిన జగన్ రెడ్డికి మహిళా సాధికారత పట్ల చిత్తశుద్ధ ఉంటుందా? చెల్లెలు షర్మిలకు ఆస్తిలో వాటా ఎందుకు ఇవ్వటంలేదు?

**అబద్ధం 6:** రైతన్నకు నష్టపరిహారం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం నాది.

**వాస్తవం :** దేశ వ్యాప్తంగా విపత్తులకు గురై పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులకు ఆయా ప్రభుత్వాలు నష్టపరిహారాన్ని ఇస్తుంటే.. మన రాష్ట్రంలో కూడా గతంలో ఇలా జరిగితే.. నేనొక్కడినే ఇస్తున్నాను అని అబద్ధం చెప్పటానికి ఏమాత్రం శంకించని జగన్‌రెడ్డి మానసిక రోగి అయి ఉండాలి.

**అబద్ధం 7:** అంటరానితనంపై యుద్ధం ప్రకటించాం... స్కూళ్ళ పాడుపెట్టటం, ఇంగ్లీష్ మీడియాన్ని వ్యతిరేకించటం అంటరానితనమే అవుతుంది.

**వాస్తవం :** స్కూళ్లకు రంగులు వేసి వైసీపీ నేతలకు దోచిపెట్టటం ప్రజలు చూశారు. ప్రాథమిక దశలో మాతృభాషలోనే విద్య మంచిది అని శాస్త్రోక్తంగా రుజువైనా ముఖ్యమంత్రి బుర్రకెక్కదు. తాను పట్టిన కుందేలికి మూడే కాళ్లంటాడు. స్కూళ్ల విలీనం పేరిట వేలాది పాఠశాలలను మూసివేసి దళితులు, గిరిజనులు ఇతర పేదలను విద్యకు దూరం చేసిన జగన్‌రెడ్డి చెప్పే నీతి వాక్యం ఇది. రాష్ట్రంలో గత నాలుగేళ్లకు పైగా ఒక్క టీచర్ నియామకం చేయకుండా, ప్రభుత్వపాఠశాలల్లోనే ఎక్కువగా చదువుకునే దళిత, గిరిజన, పేదలకు తీరని అన్యాయంచేసి..వారినిఅంటరాని వారిగా చూస్తున్నదెవరు? ప్రతిరోజు దళితులపై దాడులు జరుగుతున్నా కనీసం స్పందించకుండా వారిని అంటరానివారిగా చూస్తున్నదెవరు? జగన్‌రెడ్డి ఒకసారి ఆలోచించుకోవాలి.

ఈ విధంగా మరికొన్ని అబద్ధాలు వల్లెవేసి స్వాతంత్ర్య దినోత్సవ పవిత్రతను అపహాస్యంచేసిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి.

– సత్యమేవ జయతే.

---

## గొంగళి పట్టిన చేతులతోనే వైసీపీని గోతిలో పెట్టడం ఖాయం

- పెద్దిరెడ్డి ఎన్ని అరాచకాలు చేసినా ఓటమి తథ్యం
- టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

అమరావతి: గొంగళి పట్టిన చేతులతోనే వైసీపీని గోతిలో పెట్టడం ఖాయం.. యాదవులను, యాదవ కులవృత్తిని అవమానించిన వైసీపీ నేతలకు యాదవుల గురించి మాట్లాడే అర్హత లేదని టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. అహంకారంతో పుంగనూరులో టీడీపీ నాయకుడు రామచంద్ర యాదవ్‌పై దాడి చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి యాదవులతో ఏ విధంగా సమావేశం పెడతారని సోమవారం ఒక ప్రకటనలో సత్యప్రసాద్ మండిపడ్డారు. వైసీపీ వేధింపులకు బలైంది యాదవులు కాదా? పుంగనూరులో పెద్దిరెడ్డికి చెందిన శివశక్తి డైయిరీ ద్వారా యాదవుల నుంచి పాలు సేకరించి లీటర్‌కు రూ.20 మాత్రమే ఇచ్చి కష్టాన్ని దోచుకుంది మీరు కాదా? తిరుమల వెంకటేశ్వరస్వామి తొలి దర్శన భాగ్యం దక్కే యాదవులకు టీటీడీ ఛైర్మన్ ఎందుకు ఇవ్వలేదు? పుంగనూరులో పెద్దిరెడ్డిని గెలిపించాలంటూ యాదవులకు పిలుపునివ్వడం సిగ్గుచేటు. టీడీపీ హయాంలో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదేళ్లలో గొర్రెలు, మేకల కొనుగోలుకు రుణాలు అందిస్తే.. వైసీపీ



ప్రభుత్వం ఒక్కరికైనా రుణం ఇచ్చిందా? జీవాలకు నట్టల నివారణ కోసం ఏడాదికి నాలుగు సార్లు కార్యక్రమాలు నిర్వహిస్తే.. జగన్ రెడ్డి ఏడాదికి ఒక్కసారి నిర్వహించడం నిజం కాదా? వ్యాధి నిరోధక టీకాలు టీడీపీ హయాంలో ఉచితంగా వేయిస్తే ఇప్పుడు ఏకంగా రద్దు చేశారు. టీటీడీ ఛైర్మన్ పదవిని టీడీపీ యాదవులకు అప్పగిస్తే వైసీపీ ఏవ్వరికి ఇచ్చింది? జీవాల కొనుగోలు నుండి, వాటికి ఆహారం సరఫరా వరకు అన్ని రకాలైన సదుపాయాలు దూరం చేశారు. పెద్దిరెడ్డి ఎన్ని అరాచకాలు చేసినా ఓడిపోవడం ఖాయమని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

---

## లాల్‌జాన్‌బాషా సేవలు ఎనలేనివి

**వర్ధంతి సందర్భంగా కొనియాడిన టీడీపీ నేతలు**



అమరావతి: తెలుగుదేశంపార్టీకి ముస్లిం మైనారిటీ నాయకుడు లాల్‌జాన్ బాషా అందించిన సేవలను పలువురు పార్టీ నాయకులు కొనియాడారు. పార్టీ మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు లాల్‌జాన్‌బాషా 10వ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాల యంలో మంగళవారం ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ.... రెండు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీకి విశేష సేవలందించిన ముస్లిం మైనారిటీ నాయకుడు లాల్‌జాన్ బాషా అని కొనియాడారు. 1991లో గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి గెలుపొందిన మొట్టమొదటి టీడీపీ ఎంపీగా రికార్డు సృష్టించారన్నారు. పార్టీ నిర్మాణాత్మక కార్యక్రమాలలో, సంస్థాగత వ్యవహారాల్లో చురుకైన పాత్ర పోషించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి 2002లో ఆయనను చంద్రబాబు నాయు డు రాజ్యసభ సభ్యునిగా నియమించారు. పొలిట్‌బ్యూరో సభ్యులుగా, పార్టీ ప్రధాన కార్యదర్శిగా, మర్కంటైల్ బ్యాంక్ ఛైర్మన్‌గా, టీడీపీ మైనార్టీ విభాగ ఛైర్మన్‌గా విశేష సేవలు అందించారు. దేశవ్యాప్తంగా మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేశారు. నేడు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు స్వామిదాసు, ఆహ్వాన కమిటీ కన్వీనర్ జనాబ్ హాజి షేక్ హసన్ బాష, చిన్న బాజీ, ఎస్‌పి సాహెబ్, హుసేన్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరి నాదెండ్ల బ్రహ్మం చౌదరి, లక్ష్మీపతినాయుడు, టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర బాబు, టీడీపీ న్యాయ విభాగం పారం కిశోర్, కృష్ణ, రేవతి, నీరు-చెట్టు విభాగాధిపతి వీరయ్య, ఎస్‌సి సెల్ అఖిల్, హెచ్ఆర్‌డీఏ మెంబర్ టీడీపీ నేతలు పులి చిన్నా, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే యేడు కూడా ఎర్రకోటపై... నేనే



- రానున్న 5 సంవత్సరాలు దేశానికి స్వర్ణావకాశం
- మన కృషి వెయ్యేళ్లపాటు ప్రభావం చూపుతుంది
- మణిపూర్ నుంచి శాంతి వార్తలు వస్తున్నాయి
- కోవిడ్ అనంతర ప్రపంచంలో భారతవాణి బలంగా వినిపిస్తోంది
- పంద్రాగస్టు ప్రసంగంలో... ద్రవ్యోల్బణాన్ని అదుపుచేశామన్న మోడీ
- కుల వృత్తుల వారికి రూ.13-15 వేల కోట్ల కొత్త పథకం

న్యూఢిల్లీ: వచ్చే సంవత్సరం జరుగనున్న లోక్ సభ ఎన్నికల్లో తామే విజయం సాధించి ఢిల్లీలోని ఎర్రకోటపై 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మరలా తానే జాతీయ జెండాను ఎగురవేస్తానని ప్రధానమంత్రి మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు ఎర్రకోట పైనుంచి మోడీ గంటన్నర సేపు ప్రసంగించి పలు విషయాలను ప్రస్తావించారు.

"ప్రస్తుతం శంకుస్థాపనలు జరుపుకుంటున్న ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేసి వాటిని మేమే జాతికి అంకితం చేస్తాం. వచ్చే సంవత్సరం కూడా ఎర్రకోటపైన జాతీయ జెండా ఎగురవేసి మేం సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తాను" అని మోడీ ఆత్మవిశ్వాసంతో అన్నారు.

రానున్న ఐదు సంవత్సరాలు మన దేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు అత్యంత కీలకమని.. ఈ 5 సంవత్సరాలు మనందరం చేసే సమష్టి కృషి తర్వాతి వెయ్యి సంవత్సరాలపాటు ప్రభావం చూపుతుందని ప్రధాని అన్నారు. 2014 ఎన్నికల్లో మార్పు తెస్తాను అన్న నా హామీని నమ్మి మొదటిసారిగా నాకు అధికారం ఇచ్చారు... తర్వాత నా పనితీరు చూసి విశ్వాసంతో రెండవసారి నాకు అండగా నిలబడ్డారు.. ఈ కృషిని కొనసాగించి మరోసారి మీ ఆశీర్వాదం పొందుతానన్న నమ్మకం ఉందని మోడీ వ్యాఖ్యానించారు.

### శాంతి దిశగా మణిపూర్

మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండ తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ సందర్భంగా తల్లులు, కూతుళ్ల పట్ల ఆ రాష్ట్రంలో జరిగిన అవమానాలు అందరినీ బాధించాయి. అయితే... గత కొద్దిరోజులుగా ఆ కల్లోలిత రాష్ట్రంలో శాంతి ఏర్పడుతున్న సూచనగా మంచి వార్తలు వస్తున్నాయి. యావత్ దేశం మణిపూర్ ప్రజలకు అండగా నిలుస్తుంది. అందరం సమష్టిగా కృషి చేసి మణిపూర్‌లో శాంతిని నెలకొల్పుతామని ప్రధాని అన్నారు.

### ఆశాత్రయం

అధిక శాతం యువతతో ఉన్న మన జనాభా, ప్రజాస్వామ్యం, మన వివిధతలను సరిగా వినియోగించుకుంటే ప్రతి భారతీయుని కలలను నిజం చేయగలమని ప్రధాని విశ్వాసం ప్రకటించారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కోవిడ్ అనంతర పరిస్థితుల్లో ప్రపంచ వ్యవస్థలో పలుమార్పులు వచ్చాయని, భౌగోళిక-రాజకీయ సంబంధాల నిర్వచనాలు మారిపోతున్నాయని.. ఈ పరిస్థితుల్లో మన దేశవాణి గట్టిగా వినపడుతోందని మోడీ తెలిపారు.

వెయ్యి సంవత్సరాల క్రితం మన దేశం దురాక్రమణకు గురైందని.. ఆ సమయంలో ఒక చిన్న రాజు.. ఒక చిన్న ప్రాంతం పరాధీనం కావటంతో మనం వెయ్యి సంవత్సరాలపాటు బానిసత్వాన్ని అనుభవించామని ప్రధాని వివరించారు.

శత వసంతాల స్వతంత్ర భారత వేడుకలు 2047 లో జరుపుకునే వరకు మనకు లభించే సమయం 'అమృత్ కాల్' అని.. ఈ అమూల్య సమయంలో ప్రధాన సవాళ్లైన అవినీతి, తృప్తీకరణ (అప్పీజ్ మెంట్), బంధుప్రీతులను నిర్మూలించాలని ప్రధాని కోరారు. తృప్తీకరణ విధానం సామాజిక న్యాయాన్ని అందించే ప్రక్రియ కు తీవ్ర విఘాతం కలిగించిందని మోడీ వ్యాఖ్యానించారు.

ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం వలన పలు దేశాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయని.. అయితే మన దేశంలో ఈ సమస్యను సమర్థవంతంగా నియంత్రించామని.. అయినా ఇంకా చేయాల్సింది చాలా ఉందని ప్రధాని అన్నారు.

### కుల వృత్తుల వారికి కొత్త స్కీము

దేశ వ్యాప్తంగా విస్తరించివున్న కుల వృత్తుల వారికి తగు సహాయాన్ని అందించేందుకు ప్రధాని మోడీ ఒక కొత్త పథకాన్ని అమలులోకి తెస్తానని ప్రకటించారు. ఇందుకు రూ.13-15 వేల కోట్లు కేటాయిస్తామని తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను త్వరలో వెల్లడిస్తారు.

---

# కొండలపై కొలువుండటం దేవుళ్ళ తప్పా?

## రాష్ట్రంలో ప్రధాన దేవాలయాలన్నీ కొండలపైనే.. ● కారణాలు తెలుసుకోకుండా వైసీపీ మంత్రుల అనుచిత వ్యాఖ్యలు

### మా జగన్నాటక స్వామి.. రిషికొండపై నివాసం ఉంటే తప్పేంటట?

విశాఖపట్నంలో ప్రకృతి రమణీయమైన రిషికొండను జగన్‌రెడ్డి ప్రభుత్వం బోడిగుండుగా మార్చడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం నెలకొనడంతోపాటు.. నియమా లను ఉల్లంఘించి భవన నిర్మాణాలు చేపట్టటంపై హైకోర్టులో కేసులు కూడా ఉన్నాయి. ఈ విషయంలో జగన్‌రెడ్డి మోస పూరిత వైఖరిని ప్రభుత్వమే వెల్లడించుకుంది.

ఈ విషయం వివాదాస్పదమైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారంనాడు సోషల్ మీడియా ట్విట్టర్ లో ప్రభుత్వ అధికారిక అకౌంట్ లో అవును.. రిషికొండపై సెక్రటేరియేట్ కోసం భవనాలు నిర్మిస్తున్నాం తప్పేంటని పోస్ట్ చేశారు. దీనిపై ఆగ్రహావేశాలు వెల్లివిరిశాయి. ప్రజల ఆగ్రహాన్ని ఏనాడు పట్టించుకోని జగన్ ప్రభుత్వం మరుసటిరోజే.. అవి సెక్రటేరియేట్ భవనాలు కాదు.. ప్రభుత్వ నిర్మాణాలుగా మాత్రమే భావించాలని మడమ తిప్పింది.

దీనికి కారణమేమిటంటే.. నియమాల ప్రకారం రిషికొండపై పర్యాటకుల ప్రయోజనం కోసం మాత్రమే ఏవైనా నిర్మాణాలు చేపట్టాలి. మిగతా అవసరాలకు మాత్రం చేయకూడదు. ఈ విషయంపై హైకోర్టులో కేసులు ఉన్నందున నాలుక కరుచుకున్న జగన్ ప్రభుత్వం.. నాలుకతోపాటు మడమ కూడా తిప్పేసింది. దీన్ని సమర్థించుకుంటూ.. మంత్రి అమర్నాథ్, ప్రభుత్వ సలహాదారు సజ్జల.. వెంకటేశ్వర స్వామి కొండపై ఉండటంలేదా? మా స్వామి జగన్ రెడ్డి రిషికొండపై ఇల్లు కట్టుకుంటే తప్పేంటని వింతైన వాదన చేశారు.



### కొండలపై వెలిసిన దేవుళ్లు

వెంకటేశ్వర స్వామి, మల్లికార్జునస్వామి, దుర్గమ్మ, సత్యనారాయణ స్వామి, అప్పన్నస్వామి, పానకాల స్వామి (మంగళగిరి), శివుడు (భైరవకోన), నరసింహస్వామి (మాలకొండ, నెల్లూరు).. ఈ విధంగా పలువురు దేవుళ్లు కొండలపై కొలువుంటూ భక్తులను ఆశీర్వదిస్తున్నారు. ఇలా దేవుళ్లు ఎత్తైన కొండలపై ఎందుకు కొలువుంటున్నారు?

వందలాది సంవత్సరాల క్రితం ఆ దేవుళ్లను అలా కొండలపై ప్రతిష్టించటానికి బలమైన కారణాలు ఉండివుంటాయి. అలా చేసిన మునులు, రాజులు కొన్ని ఉన్నత లక్ష్యాలతో అలా చేసివుంటారు. భగవంతుడిని దర్శించుకోవాలంటే కొంతమేరకు శ్రమపడితే భక్తుల చిత్తశుద్ధి వెల్లడౌతుందని.. అలా చేయటం ద్వారా వారి మనసులు ప్రక్షాళనై, ఆధ్యాత్మిక భావనను అనుభవిస్తారని.. దర్శనానంతరం ఒక లౌకికాతీతమైన భావనతో తిరిగి వస్తారని అయి ఉండివుండవచ్చు. కొండలపైన



కొలువుంటున్న దేవుళ్ల దర్శనానికి ఎక్కువ మంది భక్తులు పోవటం గమనార్హం. అలాంటి దేవుళ్లను దర్శించుకోవటం ఒక పరీక్షగా భక్తులు చూడటం వారి చిత్తశుద్ధికి నిదర్శనం.

### వైసీపీ వింత వైఖరి

రాజధానిపై మూడుముక్కలాట ఆడుతున్న జగన్ రెడ్డి.. విశాఖకు తరలిపోతానని ఇప్పటికే పలుమార్లు గడువు పెట్టి వాయిదా వేస్తూ వస్తున్నారు. ఎన్నికలు వచ్చేనాటికి మొక్కుబడిగా విశాఖ నుంచే వారానికి కొద్ది రోజులు పాలించినట్లు ఆ ప్రాంతపు ప్రజలను మభ్య పెట్టటానికి తెరతీశారు. విశాలమైన విలాసవంతమైన భవనాల్లో మాత్రమే నివసించగలిగిన జగన్ రెడ్డికి ఆయన విశాఖలో ఉండే కొద్దిరోజులకు ఒక విశాల భవనం అవసరమొచ్చింది. అందుకోసం.. దాదాపు 40 ఏళ్లుగా రిషికొండపై ఉన్న టూరిజం రిసార్ట్స్ ను ధ్వంసం చేసి ప్యాలెస్ నిర్మాణంతోపాటు ఇతర భవనాలు కట్టటం మొదలుపెట్టారు.

ఇది తప్పని ప్రజలు, రాజకీయ పార్టీలు ఈ కుట్రను తీవ్రంగా ప్రశ్నిస్తే.. జగన్ రెడ్డి రిషికొండపై ఉండటం తప్పైతే.. దేవుళ్లు కొండలపై కొలువుండటంకూడా తప్పే కదా అంటూ వింత వాదన చేశారు.

# మీ కన్నా ఉన్మాదులు ఎవరున్నారు ?

ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని, అసమర్ధతను, విధ్వంసాన్ని ప్రజలను చైతన్యం చెయ్యడానికి ప్రజాక్షేత్రంలో చంద్రబాబు పర్యటిస్తున్నారు.భద్రత కల్పించాల్సిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చంద్రబాబు పర్యటనలను అడుగడుగునా అడ్డుకొంటు దాడులకు దిడుతున్నది. జెడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబు కాన్వాయ్‌పై ఎక్కడికి వెళ్లినా వైసిపి నాయకులు, కార్యకర్తలు రాళ్లదాడి చేస్తున్నారు. ఇప్పటికే అనేక సార్లు ఎన్.ఎస్.జి కమెండోలు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లుఅడ్డు పెట్టి అయనను రక్షించడం జరిగింది. చంద్రబాబు భద్రత విషయంలో ఏపీ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు అనేక సంఘటనల ద్వారా రుజువయింది. చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్లు వేసినా పెద్దగా పట్టించుకోవడంలేదు. చిత్తూరు జిల్లా అంగళ్లలో తనపై హత్యాయత్నం జరిగిందని, రాష్ట్రంలో దారుణమైన పరిస్తితులు వున్నాయని రాష్ట్ర పతి,ప్రధానమంత్రికి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు లేఖరాయడాన్ని తట్టుకోలేక పోయిన సలహా దారుడు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి సజ్జల రామకృష్ణారెడ్డి చంద్రబాబుపై విషం కక్కారు. చంద్రబాబును ఉన్మాదిగా అభివర్ణించారు, ప్రాజెక్టులు సందర్శించడం తప్పుకాదని,అ పేరుతో ప్రభుత్వంపై విరుసుకు పడటం ఏమిటన్నారు. పోలీసులను ఉపయోగించి తన పర్యటనలను అడ్డుకోవడంపై, అణచి వెతపై ప్రధానికి లేఖ రాయడంనేరమా? ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు చెప్పడం నేరమా సజ్జల గారు? మరి ప్రతిపక్ష నాయకుడుగా పాదయాత్ర చేస్తూ జగన్ రెడ్డి గత ప్రభుత్వంపై ఇష్టాను సారం అబద్దాలతో దుమ్మెత్తి పోసింది గుర్తు లేదా? ప్రతిపక్షంగా వున్న పార్టీ తాము అధికారంలో వున్నప్పుడు ఏం చేశారో చెప్పుకొని మళ్ళీ అధికారం ఇస్తే ఏం చేస్తారో చెప్పుకోవాలని సజ్జల నీతి శతకం వినిపించారు.మరి మీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన నాలుగున్నరేళ్ల పాలనలో ఏం చేశారో ప్రజలకు చెప్పకుండా బటన్ నొక్కుడు సభల్లో ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు, మీడియా వ్యవస్థల పై భూతులతో విరుచుకు పడటంపై సజ్జల ఏమి సమాదానం చెబుతారు? అవాస్తవాలు, ప్రజలకు సంభంధం లేని విషయాలను మాట్లాడుతున్నారు అన్నారు సజ్జల మరి పవన్ కళ్యాణ్ నాలుగు పెళ్లిళ్లు అంటూ విమర్శిస్తారు. మరి పవన్ నాలుగు పెళ్లిళ్లతో జనానికి ఏమిటి సంబందం? పవన్ నాలుగు పెళ్లిళ్లతో జనానికి వచ్చిన నష్ట మేమిటి? చంద్రబాబుని మాటి, మాటికి ముసలాయన అంటూ ఎత్తి పొడుస్తున్నారు. ప్రజలకు చంద్రబాబు వయసుతో సంబందం ఏమిటి? చంద్రబాబు ఈ వయస్సులో కూడా 18 గంటలు ప్రజల కోసం పని చెయ్యగలరు.ఆయనతో 10 గంటలు కూఢా పనిచెయ్యలేని మీరు అయనను ముసలాయన వివర్శించడం ప్రజల కోసమా సజ్జలా? మీరు మాట్లాడేవి ప్రజలకు సంబందించిన విషయాలా? ఆంధ్రప్రదేశ్‌కి పట్టిన శని చంద్రబాబు అన్నారు సజ్జల. నిజమే ఎవరు రాష్ట్రానికి పట్టిన శనో అర్థం అవుతూనే వున్నది. గడప, గగపకి కార్యక్రమంలో ప్రజలు చీపుళ్లు తీసుకొని తరుము తున్నారు అది ముందు తెలుసుకోండి. ఛీ కొడుతున్నారు. రాష్ట్రానికి పట్టిన శనీశ్వరుడుని వదిలించుకోవడానికి ప్రజలు సిద్దమయ్యారు. చంద్రబాబును గెలిపించాలనే పవన్ తపన అన్నారు సజ్జల. మరి మా పరిపాలన బ్రమ్మాండం అని, అంత చేశాం, ఇంత చేశాం అని డబ్బా కొట్టు కుంటున్నారు కదా, చందబాబు-పవన్ కలిస్తే మీకొచ్చిన నష్టమేమిటి? ఎందుకంతగా చంద్రబాబు-పవన్‌పై కాల కూట విషం చిమ్ముతున్నారు? మీ బతుకంతా చంద్రబాబుపై ఏడవడ మేనా సజ్జలా?

అట్లాగే ఎవరు ఉన్మాదులో సజ్జల సమాదానం చెప్పాలి. అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఉన్మాదమే ఊపిరిగా, ఉగ్రవాదమే ఆదర్శంగా పరిపాలన సాగిస్తున్నది ఎవరో దేశమంతా చూస్తున్నారు సజ్జల గారు.పడగొట్టడం, విడగొట్టడం, చెడగొట్టడం, విద్వంసం చెయ్యడం జగన్ ఆభరణాలుగా పాలన సాగిస్తున్న మీకు ఇతరులను ఉన్మాదులు అనే అర్హత వున్నదా సకల శాఖా మంత్రి గారు? రాజధాని ఎక్కడ పెట్టినా అభ్యంతరం చెప్పను, కానీ రాష్ట్రానికి మధ్యలో ఉండేలా చూడండి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో రాజధాని నిర్మాణాన్ని తానెప్పుడు వ్యతిరేకించనని నమ్మబలికి, నంగనాసి మాటలు చెప్పి అధికారంలోకి రాగానే మూడు రాజధానుల ఫల్లవి అందుకొని అనాగరిక విద్వేష రాజకీయంతో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని చూడటం ఉన్మాదం కాదా సజ్జలా? రాష్ట్రాభివృద్ధికి ఆయువు పట్టుగా నిలిచే అమరావతి రాజధానికి భూములు త్యాగం చేసిన రైతులు శాంతి యుతంగా ఉధ్యమిస్తున్న అమాయక అన్నదాతలపైకి పోలీసులను ఉసి గోల్పి ఉన్మాదమే ఉచ్చ్వాసగా,నిరంకుశమే నిశ్వాసగా వ్యవహరించిడం ఉన్మాదం కాదా సజ్జలా? రాజధానికి భూములు ఇచ్చిన మహిళా రైతులను ఎవరిని అడిగి భూములు ఇచ్చారే అంటూ ఒక డిఎస్పీ ఎక్కువ మాట్లాడితే డొక్కలు పగులుతాయి అనడం,మహిళా రైతులు పై పోలీసులు విరుసుకు పడి చెప్పుకోలేని చోట కొట్టడం,బూటు కాళ్లతో తన్నడం ఉన్మాదుల పాలన కాదా సజ్జలా? సి అర్ డి ఏ చట్టాన్ని సవరించి అర్ 5 జోన్ పేరిట కొత్త అవాస ప్రాంతం సృష్టించి నవ నగరాల సమాహారంగా రూపుదిద్దుకొన్న మాస్టర్ ప్లాన్‌ను చిందర వందరచేసి అమమరావతి రాజధాని కి ఊపిరి తీసే కుతంత్రానికి పాల్పడటం ఉన్మాదులు చేసే పనికాదా సజ్జలా ? చంద్రబాబును ఉన్మాది అనడానికి మీకు అర్హత వున్నదా సజ్జలా? మీ లాంటి వారిని చూసిన తర్వాతనే ఉన్మాది అన్న పదం పుట్టింది.మీలాంటి ఉగ్రవాదులు తప్ప చంద్రబాబు ను ఉన్మాది అని ఎవ్వరూ అనరు. జగన్ రెడ్డి లోనే ఉన్మాద,మారీచుడి లక్షణాలు ఉన్నాయి.

రాజకీయ కక్షతో ఒక సామాజిక వర్గంపై వున్న ద్వేషంతో తెలుగు రాష్ట్రాలలోనే ప్రైవేటు రంగంలో అతిపెద్ద పరిశ్రమగా పేరొంది ఏటా 2,400 కోట్ల రూపాయల పన్నులు చెల్లిస్తున్న అమరరాజా బ్యాటరీస్ ఫ్యాక్టరీని తరిమేయడానికి కాలుష్యమనే భూతాన్ని తెర మీదకు తెచ్చి అమరరాజా బ్యాటరీస్ తరలిపోతే రాష్ట్రానికి కలిగే నష్టం ఏ స్థాయిలో ఉంటుందని ఆలోచించకుండా, అమరరాజా బ్యాటరీస్‌లో పనిచేస్తున్న వేల మంది కార్మికుల పొట్టకొట్టి అమరరాజా కంపెనీని పొరుగు రాష్ట్రానికి తరిమేయ్యడం అమరరాజాను తానే పొమ్మంటున్నామని గొప్పగా చెప్పుకోవడం ఉన్మాదులు,ఉగ్రవాదులు చేసే పని కాదా సజ్జలా?వికృత మనస్తత్వంతో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించక పోగా వున్నవాటిని వేధించి వెళ్లగొట్టడం ఉన్మాదం కాదా సజ్జలా? ఏనాడూ ప్రజలతో ఎన్నుకోబడకుండా పేపర్ అఫీసులో గుమాస్తా పనిచేసి నేడు షాడో ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తూ అన్నీశాఖలను గుప్పెట పట్టి మంత్రులను మాట్లాడనియ్యకుండా అందరిపై పెత్తనం చెయ్యడం ఉన్మాదం కాదా? అంధ్రప్రదేశ్‌ను చూస్తుంటే అఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లు సృష్టించిన విధ్వంసం గుర్తుకొస్తోంది. ఘనచరిత్ర కలిగిన అఫ్ఘనిస్థాన్‌లో చారిత్రక వైభవానికి చిహ్నాలుగా ఉన్న కళాఖండాలను, నిర్మాణాలను ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందేవారు. భయంతో కొంతమంది, ఉన్మాదంతో మరి కొంతమంది తాలిబన్లకు జై కొట్టారు. ఇప్పుడు అదొక శిథిల రాజ్యంగా మిగిలి పోయింది .నేడు గతప్రభుత్వం నిర్మించిన నిర్మాణాలను కూల్చివేసి ఆంధ్రప్రదేశ్‌ను కూడా అలాగే మిగిల్చింది మీ ఉన్మాది పాలన కాదా సజ్జలా?సొంత బాబాయిని చంపించడం, హంతకులను కాపాడటం ఉన్మాదం కాదా సజ్జలా? రాజకీయ అవసరాలకు వాడుకొని తల్లిని, చెల్లిని తరిమేయ్యడం ఉన్మాదం కాదా? ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి చైతన్యం చేయ్యడాన్ని తట్టుకోలేక పోయిన సజ్జల చంద్రబాబుని ఉన్మాదిగా వర్ణించడం అయన అహంకారానికి నిదర్శనం. రాష్ట్రాన్ని, ప్రజలను రక్షించడానికి ఎవరు తపన పడుతున్నారో,ఎవరు రాష్ట్రాన్ని కబళిస్తున్నారో, రాష్ట్రాన్ని ఎవరు నాశనం చేశారో కూడా ప్రజలు గ్రహించి ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. అట్లాగే ఉన్మాదులు ఎవరో కూడా ప్రజలు తెలుసుకొన్నారు.మీ కపట నాటకాలను ప్రజలు గుర్తించారు.అధికారంలో వున్నవారికి ఇతరులు ఉన్మాదులుగా కనిపిస్తుంటారు. సజ్జలా ప్రజలు ఒక సారి మోసపోయి వుండవచ్చు. పదే, పదే మోసపోరు. ఉన్మాదుల చెరనుండి రాష్ట్రాన్ని రక్షించుకోవడానికి కంకణ బద్దులు అవుతున్నారు. మీ ఉన్మాద చర్యలకు అంధ్రప్రదేశ్ శిథిలమైంది సజ్జల గారు.

## స్వాతంత్ర్య ఫలాలు అందరికి దక్కాలి

### - మచిలీపట్నంలో జాతీయ జెండా ఎగురవేసిన కొల్లు రవీంద్ర, కొనకళ్ళ నారాయణరావు

**మచిలీపట్నం (చైతన్యరథం):** స్వాతంత్ర్య ఫలాలు అందరికి దక్కాలని, ఎతోమంది త్యాగధనులు త్యాగాగ ప్రతిఫలమే నేటి ఈ స్వేచ్ఛ వాయువులని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం కృష్ణా జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు 77 స్వాతంత్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మువ్వన్నెల జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.... ఎందరో మహనీయుల ప్రాణాల త్యాగ ఫలితంగా స్వాతంత్రం వచ్చిందని, అటువంటి మహనీయులను అదర్శంగా తీసుకుని మన నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నిరంతరం విశాల హృదయంతో జాతీయ భావాన్ని అందరూ కొనసాగించాలని అప్పుడే భారతదేశం, ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు పూర్తిచేసుకుని 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా అనందంగా ఉందని, అనేక మతాలు, కులాలు వారు ఉన్న మన భారత దేశంలో ఏటువంటి కుల, మత భేదాలకు తావు లేకుండా అందరూ కలిసి సమైక్యంగా జీవించటమే మన దేశం యొక్క ఘనతను ప్రపంచ దేశాలకి మనదేశం అదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోటమర్రి బాబా ప్రసాద్, బత్తిన దాస్, గోపు సత్యనారాయణ, కుంచె నాని ,పిప్పళ్ళ కాంతారావు, లంకే శేషగిరి, లంకే నారాయణ ప్రసాద్, కట్ట అంజిబాబు, ఈడే దాసు, వన రాజు, చిట్టూరి యువరాజు, లతీఫ్ ఫున్నిసా, కరెడ్ల సుశీల తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేళ జెండా ఎగురవేసిన యేదుపాటి రామయ్య



**విజయవాడ (చైతన్యరథం):** భారత జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను ప్రజలందరికి తెలియజేస్తూ మన కోసం మన భవిష్యత్ కోసం స్వాతంత్రం కోసం పోరాడిన ప్రతి ఒక్క మహాత్ముల ను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య అన్నారు. విజయవాడలోని 42వ డివిజన్ పరిధిలోని టీడీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజలకు శాంతి, సౌభాగ్యం, సౌఖ్యం కలగాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు నెలకుర్తి వెంకటరావు ఎన్టీఆర్ జిల్లా మహిళా కార్యదర్శి అందే మేరీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవరశెట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు బాధ్యత గల పౌరులుగా దేశం కోసం, సమాజం కోసం పని చేయాలి

## గుంటూరులో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గుంటూరు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మారం కిషోర్ అధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 7వ డివిజన్‌లో ఏర్పాటుచేసిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర, తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని, వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశం కోసం పోరాడారని, అలాగే అనునిత్యం సైనికులు దేశరక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో కాపలా కాస్తున్నారన్నారు. వారందరికీ మనం రుణపడి ఉంటామ న్నారు. ప్రతి ఒక్కరు బాధ్యత గల పౌరులుగా దేశం కోసం, సమాజం కోసం పని చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్టాబత్తిన చిట్టిబాబు, కంచర్ల శివరామయ్య, షేక్ మీరావలి, దామచర్ల శ్రీనివాసరావు, ఈరంటి వరప్రసాద్ బాబు, మేళం సైదయ్య, కొల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంనే అనుమానించాల్సి వస్తోంది

- దళితులపై ఇన్ని దారుణాలు జరుగుతున్నా మౌనం వీడని జగన్
- ఏనాడూ డీజీపీ, పోలీసు అధికారులు, కలెక్టర్లను ప్రశ్నించనే లేదు
- కల్యాణదుర్గంలో జరిగిన గ్యాంగ్ రేప్ పట్ల.. సిగ్గుతో తలదించుకుంటారా.. చర్యలు తీసుకుంటారా?
- ధ్వజమెత్తిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

అమరావతి (చైతన్యరథం): దళితులపై ఇన్ని దాడులు జరుగుతున్నా.. ఏనాడూ డీజీపీని, పోలీసు అధికారులను, కలెక్టర్లను గట్టిగా ప్రశ్నించనందున సీఎంనే అనుమానించాల్సి వస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాల యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ... ప్రస్తుత ప్రభుత్వంలో రాష్ట్రంలో దళితులకు రక్షణ కరువైంద న్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయి. ఇంత జరుగుతున్నా మీరేం చేస్తున్నారని పోలీసు అధికారులను ఏనాడూ ఈ సీఎంఅడిగిన పాపాన పోలేదు. దళితులను చంపినా, నరికినా, శిరోముండనం చేసినా, అత్యాచారాలు చేస్తున్నా ఈ ప్రభుత్వానికి, సీఎంకు చీమ కుట్టినట్లు కూడా లేదు. జగన్ మౌనం వహించడం చూస్తుంటే పరోక్షంగా వీటిని ప్రోత్సహిస్తున్నారా అనే అనుమానం కలుగుతోంది. దళితులపై జరుగుతున్న దాడుల గురించి పుంఖానుపుంఖానులుగా పత్రికల్లో వస్తున్నా చర్యలు శూన్యం. దళితులపై దాడులు చేస్తే అవార్డులు, రివార్డులు, గాలంట్రీ మెడల్స్ ఏమైనా ఇస్తున్నారా? అని అనుమానించాల్సివస్తోంది. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలోని ఓ చిన్న గ్రామంలో దళిత మహిళపై ఐదుగురు వైసీపీ నాయకులు చేసిన గ్యాంగ్ రేప్ విషయంలో సీఎం జగన్ సిగ్గుతో తలదించుకుంటారా? లేక చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించారు. సంవత్సరం క్రితం వైసీపీకి చెందిన ఐదుగురు ఆ దళిత మహిళను భయపెట్టి సామూహిక అత్యాచారం చేశారన్నారు. అత్యాచారం చేస్తుండగా ఒకడు ఫొటోలు తీయగా, వాటిని చూపించి భయపెడుతూ అవకాశ మొచ్చినప్పుడల్లా ఆ మృగాళ్లు ఆ దళిత మహిళపై అత్యాచారం చేస్తూ వస్తున్నారు. వైసీపీ వాలంటీర్ సోదరుడు, జిల్లాకు చెందిన మంత్రి ఉషశ్రీచరణ్‌కు అత్యంత సన్నిహితుడైన హరి అనే వ్యక్తి కూడా ఇందులో భాగస్వామి అని తెలుస్తోందని వర్ల అన్నారు.

ఆడది అర్ధరాత్రి ఒంటరిగా నడిచినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని అనాడు



మహాత్ముడు అన్నారు. పట్టపగలే రాష్ట్రంలో దళిత మహిళలకు రక్షణ లేకుండాపోయింది. ఒక్కసారైనా సీఎం.. డైరెక్టర్ జనరల్, పోలీసులు, కలెక్టర్లను పిలిచి దళితులపై దాడి చేస్తుంటే మీరేం చేస్తున్నారని ప్రశ్నించారా?, సమీక్ష చేశారా? అనంతపురం జిల్లా కల్యాణ దుర్గం మండలం మాదిగ కులానికి చెందిన మహిళపై వైసీపీకి చెందిన ఐదుగురు సంవత్సర కాలంగా సామూహిక అత్యాచారం చేస్తున్నా పసిగట్టలేకపోయారంటే సిగ్గుపడాల్సిన విషయం. ఒక దళిత మహిళను సంవత్సర కాలంగా గ్యాంగ్ రేప్ చేస్తూ వస్తుంటే డీఎస్పీ, ఎస్ఐలు... ఇదేముంది చిన్న కంప్లైంటే... అని చెప్పడం సిగ్గుచేటు. స్వాతంత్య దినోత్సవం రోజున స్వాతంత్ర్యం కోల్పోయిన దళిత బిడ్డకు సీఎం న్యాయం చేయాలి. జగన్ దళితులకు మేన మామ కాదు.. కంస మామ.. దొంగ మామ. దళితులు కూడా వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారశైలిని గమనించాలి. దళితులపై జరుగుతున్న దాడుల పట్ల ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేయాలి. కల్యాణదుర్గం మహిళపై జరిగిన గ్యాంగ్ రేప్ సంఘటనపై పూర్తి విచారణ జరిపించి, నిందితులపై చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో అత్యాచారాలు గణనీయంగా పెరిగిపోతున్నాయి. అదేమని అడిగే నాధుడు కరువయ్యారు. గతంలో అత్యాచారం చేస్తే పెద్ద సంచలనం అయ్యేది. పోలీసులంతా అదే పనిలో ఉండేవారు. కాని నేడు పోలీసులు గుట్టచప్పుడు కాకుండా దాచేస్తున్నారు. మా బిడ్డలకు దేవుడిచ్చిన శాపమా.. ఇది అని దళిత బిడ్డల తల్లిదండ్రులు అనుకుని సరిపెట్టుకోవాల్సి వస్తోంది. దళితులను చంపినా, నరికేసినా, శిరోముండనం, అత్యాచారాలు చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. వేసేయండ్రా, చేసేయండ్రా అని సినిమాల్లో చెప్పినట్లుంది. మౌనం అర్ధాంగీకారం అన్నట్లుగా సీఎం మౌనంగా వున్నారు. ఈ ఘటన పట్ల నిర్లక్ష్యం వహించిన ఎస్ఐ, డీఎస్పీ లపై తగిన చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

## రోడ్డు వేయలేని, వీధిలైట్లు పెట్టలేని వేస్ట్ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

- మండిపడ్డ టీడీపీ నేత వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): నాలుగేళ్లలో నాలుగు అడుగుల రోడ్డు కూడా వేయలేని దద్దమ్మ ప్రభుత్వం, ప్రజలు ఏమైపోయినా అనవసరం.. నా జేబులు నిండితే చాలు అనుకునే ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అవినీతి నియోజకవర్గానికి శాపంలా తయారయ్యారని తెలుగుదేశం పార్టీ పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా అగ్రహం వ్యక్తం చేశారు. మొవ్వ మండలం కోసూరు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారం చేపట్టారు. ప్రజల సమస్యలు కనీసం కూడా ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పట్టించుకున్న దాఖలాలు లేవు. రోడ్లపై గుంతలు పూడ్చరు. డ్రైన్లలో మురుగు తొలగించరు. కనీసం వీధి లైట్లు కూడా వేయరు. దిక్కుమాలిన పాలనకు చరమగీతం పాడినపుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం.. అభివృద్ధి జోడెద్దుల్లా నడిపించిన ఘనత తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబుకు మాత్రమే సాధ్యమన్నారు. చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించడంతో పాటు.. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తామన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో లక్షలాది వీధి దీపాలు ఏర్పాటు చేసి వెలుగులు నింపారు. జగన్‌రెడ్డి కనీసం కొసూరు గ్రామంలో నాలుగు లైట్లుకూడా ఏర్పాటు చేయలేకపోయాడు. ప్రజలంతా ఏకమవుదాం. విధ్వంస విధానాలు అనుసరించే జగన్‌రెడ్డిని తరిమికొడదాం. సంక్షేమాభివృద్ధి ప్రధాత చంద్రన్నను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, కోసూరు గ్రామ పార్టీ అధ్యక్షులు దేవినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# తప్పు చేసిన వారికి ప్రజాకోర్టులో శిక్ష పడాల్సిందే

- అబద్ధాలు చెప్పేవారిని సీఎంగా ఎన్నుకుంటే ఏం జరుగుతుందో చూశాం
- రాష్ట్రానికి, ప్రజలకు మేలు చేసేవారినే ఎన్నుకోవాలి
- వీర మహిళల సమావేశంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్

అమరావతి (చైతన్యరథం): ఎవరు తప్పు చేసినా ప్రజా కోర్టులో శిక్ష పడాలని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అకాంక్షించారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో వీరమహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జనసేనాని మాట్లాడుతూ... అబద్దాలు చెప్పే వ్యక్తిని సీఎంగా ఎన్నుకుంటే ఏం జరిగిందో అందరం చూశామని, ఈ ఐదేళ్లల్లో రాష్ట్రం అన్ని విధాలా వెనుకబడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి, ప్రజలకు మేలు చేసే వారిని ఎన్నుకోవాలని, తనతో సహా అందరినీ పరిశీలించాలని, పని తీరు అధ్యయనం చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ నివసించే తాడేపల్లి ప్రాంతంలోనే అత్యధిక క్రైమ్ రేట్ నమోదవుతోందన్నారు. అక్కడ గ్యాంగ్ రేప్‌లు, హత్యలు జరిగాయని, ఇలాంటి వాటిపై మాత్రం మహిళా కమిషన్ ఏమీ మాట్లాడదని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితి ఉంటే ఎన్ని స్పందన కార్యక్రమాలు పెట్టినా ఫలితం ఉండదని వ్యాఖ్యానించారు. తమ పార్టీ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అత్యాచారం చేస్తామని మహిళలను బెదిరించేలా ఉందంటే రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితి ఉందో అర్ధం చేసుకోవచ్చునన్నారు. రాష్ట్రంలో మహిళలు అదృశ్యం కావడం చాలా పెద్ద విషయమని, 30 వేలమంది అదృశ్యమయ్యారన్నారు. జనసేన తరఫున ప్రజాకోర్టు కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు చెప్పారు. తప్పు ఎవరు చేసినా వారికి శిక్ష పడాలన్నారు. ప్రతి ఒక్కరు తప్పు జరిగినప్పుడు ప్రతిఘటించాలని, మీ బిడ్డలకు కూడా దీనిని నేర్పించాలని వీరమహిళలకు సూచించారు. మహిళలు తలుచుకుంటే మార్పు సాధ్యమన్నారు. మన డబ్బుతో.. మన పన్నులతో పాలన సాగిస్తూ మనల్ని శాసిస్తున్నారు. పన్నులు కట్టకపోతే మనకు నోటీసు ఇస్తారు. దురాక్రమణ చేసినా.. ప్రభుత్వ అస్తులను అన్యాక్రాంతం చేస్తే కఠిన చర్యలు తీసుకునేలా జనసేన చట్టాలు చేస్తుంది. డబ్బు మొత్తం కొందరి దగ్గరే పేరుకు పోతుంది. దొడ్డిదారిన రాజకీయాల్లోకి వచ్చి విచ్చల విడిగా దోపిడీ చేసే వారిని ఏం చేయాలి. ప్రజలు ఆలోచన చేయండి.. సరైన వ్యక్తులనే ఎన్నుకోండి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని ప్రయత్నం చేస్తున్నా. వీళ్లు ఇచ్చే పథకాలు కన్నా ఎక్కువ పథకాలు ఇస్తాం. ప్రజలకు ఆ పథకాలు వల్ల ప్రయోజనం జరిగేలా చూస్తా. మధ్య తరగతి మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి. మహిళలకు రాజకీయంగా సముచిత స్థానం ఉండాలని కోరుకుంటున్నా." అని పవన్‌కల్యాణ్ తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో మహిళల పాత్రపై చాలా తక్కువగా మాట్లాడుకుంటున్నాం. రాజ్యాంగ నిర్మాణంలో 15 మంది మహిళలు కూడా పాలుపంచుకున్నారు. స్త్రీ లేకుండా ఏ వ్యవస్థ నడవదు. నేను జనసేన పార్టీ నడపడంలో మహిళల పాత్ర కీలకం. ప్రతి సమావేశంలో మూడో వంతు మహిళలు ఉండాలి. దేశం కోసం త్యాగం చేసిన మహిళలను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది.

మహిళల కన్నీరు తుడవలేని జగన్ ప్రభుత్వానికి 151 స్థానాలు ఇచ్చి ఉపయోగం ఏమిటి.. తనకు అధికారం లేదని.. వారి బాధలపై స్పందించే మనసు ఉందని పవన్ కల్యాణ్ అన్నారు. మహిళలపై దాడులను పాలకులు ఎందుకు నియంత్రించడం లేదని ప్రశ్నించారు. జగన్ పాలన అస్తవ్యస్తంగా ఉందని, అనేక మంది ఏపీ రాష్ట్రం వదిలి వెళ్లిపోతామని అంటున్నారు.. ఎక్కడకని పారిపోతాం, ఎంతవరకు వెళతాం.. అన్నిచోట్లా బెదిరింపులు ఉంటాయన్నారు. ఈ నేల మనది... ఎన్ని అడ్డంకులు అయినా నిలబడాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కును ఎవడో కాలరాస్తే చూస్తూ ఊరుకుంటామా? అని అన్నారు. శ్రీలక్ష్మి, అయేషా, దిశ, నిర్భయ, సుగాలి ప్రీతి కేసులను చూడాలన్నారు. మన హక్కులను సాధించుకోవడం కోసం పోరాటం చేయాలని, కుల, మతాలకు అతీతంగా మనకు రాజ్యాంగం రక్షణ కల్పించిందని, లౌకిక రాజ్యంలో అన్ని మతాలు సమానమేనని అన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో జగన్ లాగా ఫ్యూడలిజం అంటే సాధ్యం కాదని, వ్యవస్థలను నాశనం చేసేవారు సీఎంగా ఉంటే మనం ఎదురు తిరగాలని పవన్ పిలుపిచ్చారు. స్త్రీలు తలచుకుంటే సాధించనిది ఏమీ ఉండదని, సమాజంలో మహిళలే మార్పులు తీసుకురాగలరని, స్త్రీలంతా ధైర్యంగా నిలబడితే.. మార్పు తీసుకొద్దామని అన్నారు. ఉమెన్ ట్రాఫికింగ్ జరుగుతుంటే ఒక్క మంత్రీ మాట్లాడడంలేదని తీవ్రస్థాయిలో విమర్శించారు.

అమ్మ ఒడి, ఇతర పథకాలు రాజ్యాంగం కల్పించిన హక్కని, జగన్ ఇచ్చిన హక్కు కాదనేది తెలుసుకోవాలని పవన్ అన్నారు. రిషికొండ, చెరువుల కబ్జాలు జరుగుతున్నాయని, వైసీపీ ప్రభుత్వం నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదని




విమర్శించారు. ఇసుక, మైనింగ్ దోచేయడం రాజ్యాంగ విరుద్ధని, సీఎం జగన్ ప్రాథమిక బాధ్యతలను పూర్తిగా మరచిపోయారన్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఒక ప్రాంతాన్ని, ఒక కులాన్ని అంటగట్టి మాట్లాడుతారని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. 30 కేసులు ఉన్న జగన్.. కోర్టు తీర్పును తప్పుబడతారని, ఇది రాజ్యాంగ ఉల్లంఘనే అన్నారు. రాజ్యాంగం రాష్ట్రాలకు ఇచ్చిన ఆదేశిక సూత్రాలను ప్రభుత్వం పాటించడం లేదని, పర్యావరణ పరిరక్షణ చేయకుండా రుషికొండ వంటి వాటిని ధ్వంసం చేస్తున్నాడన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో ఎదుటివారి మనసును నొప్పించేలా మాట్లాడటం సరికాదన్నారు. అది భావప్రకటనా స్వేచ్ఛ కాదన్నారు.

**సమాజంలో మార్పు రావాలని... భవిష్యత్తు తరాల గురించి ఆలోచన చేయాలన్నారు.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం బలిదానం చేసిన పొట్టి శ్రీరాములు ఫొటో ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించదని, కేవలం ముఖ్యమంత్రి ఫొటోలు మాత్రమే పెడుతున్నారన్నారు. మన కోసం బలిదానం చేసిన వారిని గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ కాంట్రాక్టులకు 6 నుండి 8 శాతం కమీషన్‌ను ముఖ్యమంత్రి, మంత్రులకు ఇవ్వాల్సి వస్తుందని టీవీలలో చెప్పినా చర్యలు తీసుకోలేకపోతున్నామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక అక్రమ ఆస్తులపై, దోపిడీపై సమాచారం ఇచ్చిన వారికి బహుమతి ఇచ్చే పద్ధతిని తీసుకు వస్తామన్నారు. చెత్తమీద కూడా ట్యాక్స్ వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ప్రాథమిక భాధ్యతలు పాటించాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నాయకులు సరైన వారా? కాదా? అనేది అర్థం చేసుకోవాలన్నారు. డబ్బుకు ఓటు అమ్ముకోవద్దని, ఈరోజు సీపీఎస్ రద్దు, మద్యనిషేదం, ఉద్యోగాల విషయాలపై ప్రశ్నించలేక పోతున్నారన్నారు.

# కడపలో సర్పంచుల మహాధర్నా

- ఏపీలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యంపై ఆగ్రహం
- దారి మళ్ళించిన నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- ముఖ్య అతిథిగా పాల్గొన్న వై.వీ.బీ రాజేంద్రప్రసాద్



**కడప (చైతన్యరథం):** రాజ్యాంగ ప్రతిపత్తి లేని ఆంధ్రప్రదేశ్ సచివాలయాల శాఖను, వలంటీర్లను రాజ్యాంగ ప్రతిపత్తి కలిగిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖలో విలీనం చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, పంచాయతీరాజ్ చాంబర్ల రాష్ట్ర కమిటీ సంఘం మంగళవారం కడపలో మహాధర్నా చేపట్టింది. ఈ కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా పెద్దఎత్తున సర్పంచులు పాల్గొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాల ప్రకారం పంచాయతీరాజ్ శాఖ ఏర్పడిందన్నారు. సచివాలయాల ఉద్యోగులు, వలంటీర్లు స్వతంత్ర శాఖ ఉద్యోగులుగా వ్యవహరిస్తూ గ్రామ పంచాయతీలకు, సర్పంచులకు సమాంతర వ్యవస్థగా పనిచేస్తున్నారని ఆక్షేపించారు. ఆర్టికల్ 243జీ, 11వ షెడ్యూల్‌లో గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 29 అంశాలు, శాఖల ప్రకారం గ్రామ సచివాలయాలను, సచివాలయ సెక్రటరీలను, గ్రామ వలంటీర్లను సర్పంచుల ఆధ్వర్యంలోనే పనిచేయించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బందిగా వారిని మార్పు చేసి వారికి జీతాలు, సెలవులు ఇచ్చే అధికారం కూడా సర్పంచులకు ఇవ్వాలన్నారు. సమాంతర వ్యవస్థను, శాఖను ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. జీవో-2ను తీసుకువచ్చి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల అధికారాలను, హక్కులను గ్రామ సచివాలయాల వీఆర్‌వోలకు ఇవ్వడానికి ప్రభుత్వం యత్నించిందని, జీవోను హైకోర్టు కొట్టివేయడంతో సర్పంచులు రక్షించబడ్డారని తెలిపారు. రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ ఆర్థిక సంఘం పంచాయతీలకు ఇచ్చిన నిధులు విద్యుత్ శాఖకు ఇవ్వడంలో ఏదో కుట్ర, దోపిడీ దాగున్నట్టు ఆరోపించారు. ఇప్పటికే రూ.8,660 కోట్లు విద్యుత్ బిల్లులు కట్టామని, మళ్లీ విద్యుత్ బిల్లులంటూ తమ నిధులు దొంగిలించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 16 డిమాండ్ల సాధన కోసం "రాజ్యాంగబద్ధంగా-చట్టబద్ధంగా- న్యాయబద్ధంగా మా స్థానిక ప్రభుత్వాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, విధులు, అధికారాల" సాధన కోసం రాజకీయాలకతీతంగా రాష్ట్రంలోని సర్పంచ్లు అందరం ఐక్యమై ఉమ్మడిగా ఉద్యమిస్తామని, మా సర్పంచులకు గ్రామాలలో పార్టీలు ఉన్నా, మా గ్రామాల సమస్యల సాధన కోసం ఆం.ప్ర సర్పంచుల సంఘం, ఆం. ప్ర పంచాయతీరాజ్ ఛాంబర్ల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాజీలేని ఉద్యమాల్ని, పోరాటాల్ని, ఆందోళనలను నిర్వహిస్తామని వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ అన్నారు.

## లాల్ జాన్ బాషా సేవలు మరవలేనివి

**గుంటూరులో నివాళులర్పించిన కోవెలమూడి రవీంద్ర**



**గుంటూరు (చైతన్యరథం):** లాల్ జాన్ బాషా సేవలు మరవలేనివి అని, రెండు దశాబ్దాల పాటు తెలుగుదేశంపార్టీకి విశేష సేవలందించిన ముస్లిం మైనారిటీ నాయకుడిగా ఎంతో కీర్తిసాధించారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర వ్యాఖ్యానించారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో మాజీ లాల్ జాన్ బాషా వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, ముత్తినేని రాజేష్, రుస్తుం బాబు, అదంషా, వల్లంశెట్టి వీరయ్య,కన్నసాని బాజీ, జిలాని, చింతకాయల వెంకటసాయి, మల్లికార్జున్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ వీడి టీడీపీలో చేరిన వైసీపీ నేత బండారు రామచంద్రరావు



**కొత్తపేట (చైతన్యరథం):** కొత్తపేట నియోజకవర్గం అవిడి గ్రామానికి చెందిన వైసీపీ నేత బండారు రామచంద్రరావు ఆ పార్టీని వీడి రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బండారు సత్యానందరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సోషల్ మీడియాలో అత్యంత యాక్టివ్‌గా వుండే రామచంద్రరావు తనకు సత్యానందరావు నాయకత్వం కొత్తపేట నియోజకవర్గానికి అవసరమనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. కొత్తపేటలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని రామచంద్రరావు తెలియజేశారు. సత్యానందరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

## లాల్ జాన్ బాషాకు కన్నా లక్ష్మీనారాయణ నివాళి



**గుంటూరు (చైతన్యరథం):** రెండు దశాబ్దాల పాటు తెలుగుదేశంపార్టీకి విశేష సేవలందించిన ముస్లిం మైనారిటీ నాయకుడు లాల్‌జాన్‌బాషా అని మాజీమంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. మంగళవారం లాల్‌జాన్ బాషా వర్ధంతిని పురస్కరించుకుని గుంటూరులోని కన్నా లక్ష్మీనారాయణ గెస్ట్ హౌస్, పీవీఎస్ కళ్యాణ మండపం నందు లాల్ జాన్ భాషా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని వేడుకున్నారు. అనంతరం కన్నా మాట్లాడుతూ...1991లో గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి గెలుపొందిన మొట్టమొదటి టీడీపీ ఎంపీగా రికార్డు సృష్టించారు. పార్టీ నిర్మాణాత్మక కార్యక్రమాలలో, సంస్థాగత వ్యవహారాల్లో చురుకైన పాత్ర పోషించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి 2002లో చంద్రబాబు నాయుడు ఆయనను రాజ్యసభ సభ్యునిగా నియమించారు. పొలిట్‌బ్యూరో సభ్యులుగా, పార్టీ ప్రధాన కార్యదర్శిగా, మర్కంటైల్ బ్యాంక్ ఛైర్మన్‌గా, టీడీపీ మైనార్టీ విభాగ ఛైర్మన్‌గా విశేష సేవలు అందించారు. దేశవ్యాప్తంగా మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేశారు. అని కన్నా కొనియాడారు.

## జగన్ రెడ్డీ వెంకన్న జోలికి వెళ్లొద్దు



- ప్రభుత్వ హిందూ వ్యతిరేక చర్యలతోనే తిరుమలలో పులుల దాడులు
- చిరుత దాడికి కర్రతో పరిహారం సిగ్గుచేటన్న వీరంకి వెంకట గురుమూర్తి

**విజయవాడ (చైతన్యరథం):** జగన్ రెడ్డి చేపట్టిన హిందూ వ్యతిరేక విధానాలు, హిందూ వ్యతిరేక చర్యలకు ప్రకృతి కూడా పగబట్టింది. అందుకే శతాబ్దాల చరిత్ర కలిగిన తిరుమలలో ఎన్నడూ లేని విధంగా పులుల దాడులు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. పులులు ఘాట్ రోడ్డులోకి, మెట్ల మార్గంలోకి వచ్చి కనిపించడం సాధారణమే అయినప్పటికీ, ప్రభుత్వ చేతకానితనంతో దాడులు జరిగే పరిస్థితి దాపురించింది. హిందువుల పవిత్ర ఆలయానికి ఛైర్మన్‌గా అన్యమతస్థుడిని ఛైర్మన్‌గా నియమించి హిందూ ఆచారాలను జగన్ రెడ్డి అవమానించారు. పవిత్ర తిరుమల వెంకన్న సంపద దోచుకోవడానికి జగన్ రెడ్డి తన మాఫియా గ్యాంగ్ మొత్తాన్ని తిరుమలలో తిష్టవేయిస్తున్నాడు. అందుకే నాడు పెద్ద బాబాయ్ నేడు చిన్న బాబాయిలకు టీటీడీ ఛైర్మన్ పదవులు కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డికి చెందిన ఎర్రచందనం మాఫియా శేషాచలం అడవుల్ని నరికేస్తుంటే అడవుల్లో ప్రశాంతంగా ఉండాల్సిన పులులు జనక్షేత్రంలోకి వస్తున్నాయి. తిరుమల మెట్ల మార్గంలో చోటు చేసుకున్న చిరుత దాడి ముమ్మాటికీ జగన్ రెడ్డే ప్రథమ ముద్దాయి. ఎర్రచందనం దాన్‌లతో వైసీపీ నేతలు ములాఖత్ అవ్వడం, ఎర్రచందనం అక్రమ ఎగుమతులు పెరగడం వెనుక జగన్ రెడ్డి హస్తం ఉంది. తిరుమల పవిత్రతను దెబ్బతీయాలనుకుంటే పుట్టగతులు ఉండవని జగన్ రెడ్డి గుర్తెరగాలి. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ విభాగం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర పాల్గొన్నారు.

## భూ కబ్జాలపై ఎమ్మెల్యే మేడా చర్చకు రావాలి

**సవాల్ విసిరిన టీడీపీ నేత బత్యాల చంగల్ రాయుడు**



**రాజంపేట (చైతన్యరథం):** అన్నమయ్య జిల్లా రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే మేడా మల్లికాల్లిర్జునరెడ్డి భూ అక్రమణలపై టీడీపీ నేత బత్యాల చంగల్ రాయుడు సవాల్ విసిరారు. ఎమ్మెల్యే భూ అక్రమణలపై వార్తా పత్రికల్లో వచ్చిన వార్తలు వాస్తవాలు కాదా అని ప్రశ్నించారు. భూ కబ్జాలపై ఎమ్మెల్యే మేడా చర్చకు రావాలని సవాల్ చేశారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడా మల్లికార్జున్‌రెడ్డి అలాగే తన కుటుంబ సభ్యులు ఎవరూ భూ అక్రమలకు పాల్పడలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. 10 శాతం కూడా భూమిని అక్రమంగా చేపట్టలేదని చెప్పడం దారుణమన్నారు. 90% మేడా కుటుంబ సభ్యులు ఆక్రమణ చేపట్టినట్టు తాము నిరూపిస్తామని చెంగల్ రాయుడు సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్‌లపై మేడా విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. మేడా మల్లికార్జునరెడ్డి కుటుంబంలోని ఓ వ్యక్తిని ఇప్పటికే టీడీపీలోకి పంపి తాను కూడా టీడీపీలోకి వచ్చేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో మేడా మల్లికార్జున్ రెడ్డికి ధైర్యం ఉంటే తాను విసిరే సవాలుకు సిద్ధంగా ఉండాలన్నారు. తన నాలుగు సంవత్సరాల వైసీపీ ఎమ్మెల్యే కాలంలో ఎంత నిధులు రాజంపేట అభివృద్ధికి తీసుకొచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తాను సవాలుకు సిద్ధమని., మేడా కూడా సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ చేసిందని.. వైసీపీ పాలనలో ఎక్కడా అభివృద్ధి జరిగినా పాపాన పోలేదన్నారు.

# వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## హైదరాబాద్‌లోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు



హైదరాబాద్‌లోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ జాతీయ జెండా ఎగరవేసి, జెండా వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నామన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రచించడం ద్వారా మనకు హక్కులు వచ్చాయన్నారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారిని అందరూ స్మరించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ స్వతంత్ర్య ఫలాలు అందాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర వీరుల త్యాగాలే నేటి యువతకు ఆదర్శం

### ఎన్టీఆర్ జిల్లాలో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం): 77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జాతిపిత మహాత్మగాంధి చిత్రపటానికి ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌లు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. తదుపరి జాతీయు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం మాట్లాడుతూ 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్యం కోసం అనేక మంది తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టేరని, నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని సమాజంలోని అసమానతలు తొలగించేందుకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు గన్నే వెంకట నారాయణప్రసాద్, చెన్నుపాటి గాంధి, ఎస్. ఫిరోజ్, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి ఉషారాణి, పొట్లూరి సాయిబాబు, ముమ్మనేని ప్రసాద్, నాయకులు గద్దె వెంకటేశ్వరరావు ప్రసాద్, మాదాల రాజ్యలక్ష్మి, షకీలా బేగం, లక్ష్మీ, రేపాకుల శ్రీనివాస్, కాకు మల్లికార్జున యాదవ్, రాజు సోలంకి జైన్, పరిశపోగు రాజేష్, మరుపిళ్ల తిరుమలేష్, వాకా వెంకటేశ్వరరావు గౌడ్, పొట్లూరి దర్శిత్, సూర్య కుమారి తదితరుల నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాలేపాటి సుబ్బానాయుడు

### కావలిలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కావలి (చైతన్యరథం): మనకు స్వాతంత్రం వచ్చిన సంగతి మరిచిపోయేలా రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు ఉన్నాయని, వచ్చే ఏడాది చంద్రబాబు ముఖ్యమంత్రిగా స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం ఖాయమని నియోజకవర్గ టీడీపీ నేత మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. మంగళవారం కావలి టీడీపీ కార్యాలయ ప్రాంగణంలో భారీగా తరలివచ్చిన తెలుగుదేశంపార్టీ శ్రేణుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగుర వేయాలన్నారు.



తిరుపతిలో



గూడూరులో



సత్యవేడులో



మండపేటలో



రాజోలులో



కాకినాడలో



## జగ్గంపేట టీడీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- ముఖ్యతిథిగా హాజరై జెండా ఆవిష్కరించిన జ్యోతుల నెహ్రూ**

జగ్గంపేట (చైతన్యరథం): స్థానిక రావులమ్మ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ అధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి జండా వందనం నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా మంచి అహ్లాదకర వాతావరణంలో జరుపుకుంటున్నామని అదేవిధంగా దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు కృషి చేశారని వారికి మనం ఎప్పుడూ రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, దాపర్తి సీతారామయ్య, గోడే బాల, వేములకొండ జోగారావు, మాజీ ఎంపీటీసీ పీల వెంకటలక్ష్మి మహేష్, ఎస్. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రులు స్వాతంత్రం కోసం మరో స్వాతంత్ర పోరాటం చేయాలి: పోలంరెడ్డి దినేష్ రెడ్డి



కొవూరు (చైతన్యరథం): ఆంధ్రులు స్వాతంత్రం కోసం మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సిన అవసరం ఉందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుచ్చిరెడ్డిపాలెం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. దేశ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కోసం అసువులు బాసిన అమర వీరులకు నివాళులు అర్పించారు. జాతీయ పతాకం తయారు చేసిన మహనీయుడు పింగళి వెంకయ్య... మన ఆంధ్రుడు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశం ఎంతో ఎదిగినప్పటికి నేడు ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన సాగుతోందన్నారు. ఇప్పుడున్న పరిస్థితులు చూస్తే... నిర్బంధాలు తలచుకుంటే ఈస్ట్ ఇండియా కంపెనీ గుర్తుకు వస్తోందన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి, అవకాశాలు కోసం టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయకత్వంలో మరో స్వాతంత్ర పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు

## యువగళం బహిరంగ సభను విజయవంతం చేయండి

**శ్రేణులకు కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపు**



పెడన (చైతన్యరథం): ఈ నెల 21వ తేదిన గన్నవరంలో యువగళం పాదయాత్రలో భాగంగా జరగనున్న బహిరంగ సభకు నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రేణులకు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. గన్నవరంలో జరిగే బహిరంగ సభకు ప్రజలను తరలించేందుకు అవసరమైన వాహనాలను సమకూర్చుకుని లోకేష్ బహిరంగ సభలో పెడన నియోజకవర్గ మార్కుని చూపించాలని కాగిత కృష్ణ ప్రసాద్ కోరారు. అనంతరం ఇటీవల మృతి చెందిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లా వెంకన్నకి నివాళులు అర్పించి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, పెడన జడ్పిటిసి అర్జా నగేష్, బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, మాజీ జడ్పిటిసి ఓడుగు తులసిరావు, అంగర రంగనాథ్ మాజీ ఎంపీపీ కాసగాని శీను తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో మినీ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల పనితీరు ప్రశంసనీయం

**టెక్సాస్ రాష్ట్రంలో మాన్స్ ఫీల్డ్ డ్యాం, జలవిద్యుత్ కేంద్రం పరిశీలించిన "ఆళ్ళ"**



గన్నవరం/అమెరికా (చైతన్యరథం): తన అమెరికా పర్యటనలో భాగంగా టెక్సాస్ రాష్ట్రంలోని ట్రవిస్ కౌంటిలో ఉన్న మాన్స్ ఫీల్డ్ డ్యామ్ మరియు దానికి అనుబంధంగా ఉన్న మినీ జలవిద్యుత్ కేంద్రాన్ని గత రెండు రోజులుగా సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ మాన్స్ ఫీల్డ్ డ్యాం ను టెక్సాస్ రాష్ట్రంలో ఉన్న కొలరాడో నదిపై 1941 లోనే వరదల నియంత్రణ కోసం నిర్మించారని 278 అడుగుల ఎత్తులో కాంక్రీట్ డ్యాంను, రెండు కిలోమీటర్ల పొడవున ఈసీఆర్ఎఫ్ నిర్మించి 36 టీఎంసీల కెపాసిటీతో రిజర్వాయర్, స్పిల్ వేను 714 అడుగుల ఎత్తులో 24 ఫ్లడ్ గేట్లు ఏర్పాటు చేశారని, ఈ డ్యామ్ నుంచే ఆస్టిన్ నగరానికి తాగునీరు దిగువ ప్రాంతాల్లో రైతులకు సాగునీరు డ్యాం క్రింద పర్యటక కేంద్రంగా బోట్ షికారు ఏర్పాటు చేశారని, దానికి అనుబంధంగా 108 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే మినీ జల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఇదే పద్ధతిలో ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణా నది పై మూడు చెక్ డ్యాం లు ఏర్పాటుకు గత తెలుగుదేశం ప్రభుత్వ ముందు చూపుతో భూగర్భ జలాలు పెరుగుదల మరియు పర్యాటక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రతిపాదన చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అమెరికా దేశంలో 6.3% విద్యుత్ ను జల విద్యుత్ కేంద్రాల నుంచి వాడుకుంటున్నారని మరియు 31.5% పునరుత్పత్తి విద్యుత్ ను వాడుకుంటున్నారని, కర్నూలు జిల్లాలో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రవేశపెట్టిన పంపుడు స్టోరేజ్ విధానం ద్వారా జలవిద్యుత్తును అమెరికాలో 2009 నుంచే అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో "ఆళ్ళ" తో పాటుగా కృష్ణాజిల్లా ఎన్నారై సభ్యులు వేములపల్లి భాను ప్రసాద్ నెల్లూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చాగలమర్రి పట్టణంలో అధికార వైసీపీకి భారీ షాక్

**భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు**



ఆళ్లగడ్డ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వంపై ప్రజలకు రోజు రోజుకు నమ్మకం పోతుందని, టీడీపీతో భవిష్యత్తుకు గ్యారెంటీ అని నమ్మి అనేక మంది వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారని మాజీమంత్రి, ఆళ్లగడ్డ నియోజకవర్గ టీడీపీ నేత భూమా అఖిలప్రియ వ్యాఖ్యానించారు. మంగళవారం చాగలమర్రి పట్టణంలో 14వ వార్డుకు చెందిన మల్లీ వేముల బ్రదర్స్‌తో పాటు 20 కుటుంబాలు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని భూమా అఖిల ప్రియ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- శ్రేణులకు బూరుగుపల్లి శేషారావు పిలుపు**



నిడదవోలు (చైతన్యరథం): 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు కష్టపడి పనిచేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు పిలుపునిచ్చారు. మంగళవారం నిడదవోలు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుచున్న ఓటరు వెరిఫికేషన్, మహాశక్తి కార్యక్రమాలపై చర్చించారు. ఓటర్ జాబితా పరిశీలపై ప్రధానంగా దృష్టి సారించాలని, దొంగ ఓట్ల నమోదుపై వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. టీడీపీ మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు జరిగే మేలు గురించి ఇంటింటి ప్రచారం చేయాలన్నారు. వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మండల, పట్టణ, ఉండ్రాజవరం మండల, పెరవలి మండల టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**తిరువూరులో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం**

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : శావల దేవదత్



తిరువూరు (చైతన్యరథం): టీడీపీ మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ శావల దేవదత్ వ్యాఖ్యానించారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద సృష్టించి, దానిని సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి పేదవాడికి అందించడమే తమ లక్ష్యమన్నారు. సోమవారం పట్టణంలోని 10వ వార్డు మరియు 11వ వార్డు, సుందరయ్య కాలనీలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు తమ కాలనీలోని సమస్యలు దేవదత్ దృష్టికి తీసుకొచ్చారు. సుందరయ్య కాలనీ స్థలాన్ని సేకరించింది తెలుగుదేశం ప్రభుత్వం అని, ఇప్పటివరకు నిర్మించిన పక్కా గృహాలు తెలుగుదేశం ప్రభుత్వంలోనే ఇవ్వటం జరిగిందని, కాలనీలో 100% సిమెంట్ రోడ్లను తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించిందన్నారు. అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు 2024లో ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొమ్మసాని ఉమా మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, మాజీ మునిసిపల్ చైర్మన్, జిల్లా మహిళా నాయకురాలు మరకాల కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకపై ఇకనైనా ప్రకటన చేయండి : జేసీ ప్రభాకర్ రెడ్డి



అనంతపురం (చైతన్యరథం): జగన్ సర్కారుపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు. తన సోదరుడిపై చిందులేసినందుకే మాధవ్‌కు ఎంపీ టికెట్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీలో కార్యకర్తలున్నారని, నేతలు లేరని ప్రభాకర్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. ఇసుక రవాణాకు అనుమతివ్వాలని, లేకుంటే ఆపండని జేసీ మండిపడ్డారు. ఇసుకపై ప్రకటన రాకపోతే తామే తోలుకుంటామని జగన్ సర్కారును జేసీ హెచ్చరించారు.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నారా లోకేష్‌కు తెలుగుయువత నాయకులు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నిడమర్రు సమీపంలోని లోకేష్ శిబిరం వద్ద హాట్ ఎయిర్ బెలూన్‌తో భారీ ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఇది చూపరలను ఎంతో ఆకట్టుకుంటుంది.



## 2024 ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలి: శ్రేణులకు తిప్పేస్వామి పిలుపు

మడకశిర (చైతన్యరథం): 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి తీసుకురావడానికి ఇప్పటి నుంచే కష్టపడి పని చేద్దామని, నాయకులు, కార్యకర్తలందరూ కలిసి కట్టుగా పార్టీని బలోపేతం చేస్తే రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలో రావడం ఖాయమని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గుండుమల తిప్పేస్వామి అన్నారు. మంగళవారం తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ పరిశీలకులు పులివెందుల పార్థసారథి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సులభ్ వ్యవస్థాపకుడు
# బిందేశ్వర్ పాఠక్ కన్నుమూత



న్యూఢిల్లీ: సామాజిక ఉద్యమకారుడు, సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్ మంగళవారం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో గుండె పోటుతో కన్నుమూశారు. ఆయన వయసు 80 సంవత్సరాలు. మంగళవారం ఢిల్లీలోని సులభ్ ఇంటర్నేషనల్ కేంద్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన కొద్దిసేపటికే పాఠక్ ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించగా, ఎయిమ్స్‌కు తరలించగా, అక్కడ ఆయన మృతి చెందారు. ఆయన మృతికి ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. పాఠక్ మృతి మన దేశానికి తీరని లోటు అని అన్నారు. ఆయన సమాజ పురోగమనం, అణగారిన వర్గాల సాధికారత కోసం విస్తృతంగా కృషి చేసిన దార్శనికుడు. పరిశుభ్రమైన భారతదేశాన్ని నిర్మించడం బిందేశ్వర్ ఒక ఉద్యమంలా చేసుకున్నాడు. స్వచ్ఛ భారత్ మిషన్‌కు అతను గట్టి మద్దతును అందించాడు అని ప్రధాని ఎక్స్ (గతంలో ట్విట్టర్)లో పేర్కొన్నారు. పాఠక్ స్థాపించిన సులభ్ ఇంటర్నేషనల్ సంస్థ దేశవ్యాప్తంగా దాదాపు కోటీ 30 లక్షల గృహ మరుగుదొడ్లను, ఐదు కోట్ల 40 లక్షల ప్రభుత్వ టాయిలెట్లను ఒక వినూత్న డిజైన్ ఆధారంగా నిర్మించింది.

# అక్షయ్ కుమార్‌కు మోక్షం..
## భారతీయ పౌరసత్వం లభ్యం



ముంబై: బాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన అక్షయ్ కుమార్‌కు ఎట్టకేలకు భారతీయ పౌరసత్వం లభించింది. పౌరసత్వ విషయంలో తరచూ విమర్శలు ఎదుర్కొంటున్న అక్షయ్.. ఇప్పుడు తనకు లభ్యమైన పౌరసత్వంతో ఆ విమర్శలకు చెక్ పెట్టినట్లయ్యింది. తనకు ఇండియన్ సిటిజన్‌షిప్ లభించినట్లు అక్షయ్ కుమార్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ట్విటర్ వేదికగా వెల్లడించాడు. 'నా హృదయం, పౌరసత్వం.. రెండూ హిందుస్థానీ. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. జై హింద్' అంటూ ట్వీట్ చేశాడు.

## మహిళలపై నేరాల్లో నిందితులు
# ప్రభుత్వ ఉద్యోగాలకు దూరం
## ఛత్తీస్‌గఢ్ సీఎం ప్రకటన



రాయ్‌పూర్: మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, మహిళలు, బాలికలపై అత్యాచారాలు, వేధింపులు, ఇతర నేరాల కేసుల్లో నిందితులను రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు దూరంగా ఉంచుతామని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ ప్రకటించారు. రాష్ట్ర రాజధాని రాయ్‌పూర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలపై నేరాల అదుపునకు కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 11, 12వ తరగతి విద్యార్థులకు మెడికల్, ఇంజినీరింగ్ పోటీ పరీక్షల తయారీ కోసం దేశంలోని ప్రసిద్ధ సంస్థల నుండి ఉచిత ఆన్‌లైన్ కోచింగ్‌ను ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో 53కి చేరిన మృతుల సంఖ్య



సిమ్లా: సిమ్లాలో కూలిపోయిన శివాలయం శిథిలాల నుండి మరో రెండు మృతదేహాలను మంగళవారం బయటకు తీశారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఆదివారం రాత్రి నుండి కురిసిన వర్షాల కారణంగా మరణించినవారి సంఖ్య 53కి పెరిగిందని, మరో 10మృతదేహాలు ఇంకా శిథిలాల కింద చిక్కుకున్నాయని పోలీసు అధికారులు చెబుతున్నారు. సిమ్లాలోని సమ్మర్ హిల్, ఫాగ్లీలో జంట కొండచరియలు విరిగిపడటంతో మృతుల సంఖ్య 16కు చేరుకుందని వారు తెలిపారు. ఆదివారం నుండి భారీ వర్షాలు హిమాచల్ ప్రదేశ్‌ను అతలాకుతలం చేశాయి. కొండచరియలు విరిగిపడటం మరియు అతి భారీవర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో రహదారులు కొట్టుకుపోయాయి. వందలాది ఇళ్లు కూలిపోయాయి. సోమవారం రాత్రి భారీ వర్షం కురవడంతో సహాయక చర్యలు నిలిపివేశారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(ఎన్‌డిఆర్ఎఫ్), ఆర్మీతో పాటు పోలీసులు, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(ఎస్‌డిఆర్ఎఫ్) సంయుక్తంగా మంగళవారం ఉదయం 6గంటలకు సమ్మర్ హిల్ వద్ద రెస్క్యూ ఆపరేషన్‌లను తిరిగి ప్రారంభించాయని సిమ్లా డిప్యూటీ కమిషనర్ ఆదిత్య నేగి తెలిపారు. ఇదిలా ఉండగా, కుండపోత వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి రోడ్లు మూసుకుపోతున్న నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్ యూనివర్సిటీ బోధనా కార్యకలాపాలను ఆగస్టు 19వరకు నిలిపివేసింది. యూనివర్సిటీ లైబ్రరీ కూడా ఆగస్ట్ 20 వరకు మూసివేయబడుతుంది. మండి జిల్లాలో సోమవారం కురిసిన వర్షాలకు 19 మంది మరణించారని డిప్యూటీ కమిషనర్ అరిందమ్ చౌదరి పిటిఐకి తెలిపారు. సెగ్లి పంచాయతీలో ఆదివారం అర్ధరాత్రి కొండచరియలు విరిగిపడి రెండేళ్ల చిన్నారితో సహా ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతి చెందగా, పండోహ్ సమీపంలోని సంభాల్ వద్ద ఆరు మృతదేహాలు లభ్యమయ్యాయి. సోలన్ జిల్లాలో 11మంది మరణించారు. ఆదివారం రాత్రి జాదోన్ గ్రామంలో రెండు ఇళ్లు కొట్టుకుపోవడంతో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు చనిపోయారు. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద సిమ్లా-కల్కా రైలు మార్గం కూడా కొండచరియలు విరిగిపడటంతో 50 మీటర్ల వంతెన కొట్టుకుపోయి, ట్రాక్‌లో కొంత భాగాన్ని గాలిలో వేలాడుతోంది. ఈ ట్రాక్ ఐదు నుండి ఆరు చోట్ల దెబ్బతిన్నదని, సిమ్లా మరియు షోఘి మధ్య ఎక్కువగా ప్రభావితమైదని స్టేషన్ మాస్టర్ జోగిందర్ సింగ్ తెలిపారు. జూన్ 24న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి ఆగస్టు 14 వరకు రాష్ట్రానికి రూ.7,171 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ కేంద్రం వెల్లడించింది. 9,600 ఇళ్ళు దెబ్బతిన్నాయి.

# సంప్రదాయాలను పక్కన పెట్టిన కాంగ్రెస్..
## మోదీ ప్రభుత్వంపై ఖర్గే విమర్శలు



న్యూఢిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవాలనాడు ప్రభుత్వాలను విమర్శించే అలవాటు కాంగ్రెస్‌కు చాలా కాలం నుంచి లేదు. కానీ ఈ ఏడాది ఆ సంప్రదాయాన్ని పక్కనబెట్టి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఎండగట్టింది. మోదీ ఎర్ర కోట నుంచి ప్రసంగించే సభకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గైర్హాజరై, కాంగ్రెస్ కార్యాలయంలోనే జాతీయ జెండాను ఆవిష్కరించారు. గత కాలపు ప్రధాన మంత్రులు దేశాభివృద్ధి కోసం చేసిన కృషిని వివరిస్తూ, మోదీపై పరోక్ష విమర్శలు గుప్పించారు.

మోదీ ఎర్ర కోటపై నుంచి చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు గత కొన్నేళ్లలో మాత్రమే జరిగాయనే భావనను మోదీ సృష్టిస్తున్నారని ఖర్గే మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రధాన మంత్రులు దేశాభివృద్ధి కోసంఎంతో కృషిచేశారన్నారు. వారు దేశ నిర్మాణం కోసం ఎంతో శ్రమించారన్నారు. మన రాజ్యాంగంలోని కొన్ని ముఖ్య లక్షణాలపై దాడి జరుగుతోందని ఆరోపించారు.

స్వాతంత్ర్య దినోత్సవాలనాడు ఓ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం చాలా దశాబ్దాల తర్వాత ఇదే తొలిసారి. ఎర్ర కోట వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఖర్గే గైర్హాజరయ్యారు.సభలో కొన్ని కుర్చీలుఖాళీగా దర్శన మిచ్చాయి. వాటిలో ఒకటి మల్లికార్జున ఖర్గే కోసం కేటాయించిన కుర్చీ. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం, ఆయనకు ఒంట్లో కాస్తనలతగా ఉండటం వల్ల ఆయన సభకుహాజరు కాలేకపోయారని తెలుస్తోంది.

కానీ ఖర్గే ఢిల్లీలోని కాంగ్రెస్ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. ఆయన కాంగ్రెస్ అధ్యక్ష హోదాలో జాతీయ జెండాను ఆవిష్కరించడం ఇదే మొదటిసారి. ఆయన ప్రసంగంలో ప్రభుత్వంపై దాడి చేశారు. ఈ విధంగా ఓ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం దశాబ్దాల తర్వాత ఇదే తొలిసారి. స్వాతంత్ర్య దినోత్సవాల నాడు ప్రభుత్వాన్ని విమర్శించే అలవాటు కాంగ్రెస్‌కు గతంలో లేదు.

ఖర్గే విడుదల చేసిన వీడియో సందేశంలో, గత కాలపు ప్రధాన మంత్రులు ఈదేశాభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. తొలి ప్రధాని నెహ్రూ, ఆ తర్వాత వచ్చిన ఇందిరా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహా రావు, మన్మోహన్ సింగ్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. బీజేపీ నేత అయిన అటల్ బిహారీ వాజ్‌పాయి ప్రధాన మంత్రిగా పోషించిన పాత్రను కూడా ప్రస్తావించారు. ప్రతి ప్రధాన మంత్రి ఈ దేశ ప్రగతి కోసం పాటుపడ్డారన్నారు. నేడు కొందరు వ్యక్తులు గత కొన్ని సంవత్సరాల్లో మాత్రమే అభివృద్ధి జరిగినట్లు చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రధాని మోదీని ఆయన పరోక్షంగా ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు.

అటల్ బిహారీ వాజ్‌పాయి సహా ప్రతి ప్రధాన మంత్రి దేశం గురించి ఆలోచించారన్నారు. అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకున్నారన్నారు. నేడు ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, స్వతంత్ర ప్రతిపత్తిగల వ్యవస్థలు తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటున్నాయని చెప్పడం తనకు చాలా బాధగా ఉందన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం కోసం కొత్త కొత్త సాధనాలను వాడుతున్నార న్నారు. సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను శాఖ దాడులు మాత్రమే కాకుండా ఎన్నికల కమిషన్‌నుకూడా బలహీన పరిచారన్నారు. ప్రతిపక్ష ఎంపీలపై దౌర్జన్యం చేస్తున్నారని, సస్పెండ్ చేస్తున్నారని, మైకులను పనిచేయనివ్వడం లేదని, ప్రసంగాలను రికార్డుల నుంచి తొలగిస్తున్నారని దుయ్యబట్టారు. తన మైకును కూడా మ్యూట్ చేశారన్నారు. గొప్ప వ్యక్తులు నూతన చరిత్రను రాయడంకోసం పాత చరిత్రను చెరిపేయరని, వారు తమ గీతను పెద్దగా గీస్తారని చెప్పారు. అప్పటికే ఉన్న గీతను కత్తిరించడం ద్వారా కానీ, చెరిపేయడం ద్వారా కానీ పాత గీతను చిన్నదానిగా చేయరని తెలిపారు.

ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్, అంతరిక్ష, అణు పరిశోధన సంస్థలు వంటివాటిని గతంలో ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ఆ విషయాన్ని మరుగుపరుస్తోందన్నారు. వీటిని ఏర్పాటు చేయడం అభివృద్ధికి సంకేతమని చెప్పారు.

ఎర్ర కోట వద్ద ప్రధాని ప్రసంగానికి తాను హాజరుకాకపోవడానికి కారణాన్ని ఖర్గే వివరించారు. తనకు కంటి సమస్య ఉందని, తాను తన నివాసంలో,అతర్వాత కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించాలని అనుకున్నానని చెప్పారు. ఎర్ర కోటవద్ద ప్రధాని, తదితరుల కోసం భద్రత చాలా పటిష్టంగా ఉంటుందన్నారు. హోం మంత్రి, రక్షణ మంత్రి, సభాపతి, మరికొందరు వెళ్లే వరకు తనను వెళ్లనివ్వరని, అందువల్ల సభకు హాజరవడం అసాధ్యమవుతుందని చెప్పారు.

స్వాతంత్ర్యం కోసం అసువులుబాసిన భారతీయులందరికీ ఖర్గే నివాళులర్పించారు. జాతీయోద్యమానికివారంతా కృషిచేయడం మాత్రమే కాకుండా, భారతదేశానికి బలమైన పునాదిని నిర్మించారన్నారు.

# అమెరికాలో 'ఇండియా డే పెరేడ్'లో పాల్గొన్న 'మాటా'




**- అగ్రరాజ్యంలో భారత త్రివర్ణ పతాకం రెపరెపలు -**

**- భారతమాత, స్వాత్రంత్యయోధుల వేషాధారణలతో 'మాటా' సందడి -**

న్యూజెర్సీ: అగ్రరాజ్యం అమెరికాలో భారత త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇండియన్ బిజినెస్ అసోసియేషన్ (ఐబీఏ).. ఇండియా డే పెరేడ్‌ను ఘనంగా నిర్వహించింది. 77వ భారత స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా న్యూజెర్సీ ఎడిషన్ ప్రాంతంలోని ఓక్‌ట్రీ రోడ్‌లో ఇండియా డే పరేడ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాటా) బృందం, ప్రవాస భారతీయులు జాతీయ జెండాలను చేతబట్టి భారతమాతకి జై అంటూ నినాదాలు చేశారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా స్టార్ హీరోయిన్ మిల్కీబ్యూటీ తమన్నా భాటియా పాల్గొన్నారు.

మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ సభ్యులు భారతమాత, స్వాత్రంత్య యోధుల వేషాధారణలో కనిపించి ఆకట్టుకున్నారు. ఆటపాటలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా డప్పు, వాయిద్యాలతో, ఆట పాటలతో పెరేడ్‌లో పార్టిసిపేట్ చేసి తమ దేశభక్తి ని చాటుకున్నారు. పెరేడ్ కు వచ్చిన ప్రవాస భారతీయులు ఒకరికొకరు స్వాత్రంత్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పరేడ్‌లో భాగంగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా శకటాలను ప్రదర్శించారు. భారీ జాతీయ జెండాలతో ఊరేగింపు నిర్వహించడం వంటి కార్యక్రమాలతో అమెరికాలోని న్యూజెర్సీ ప్రాంతమంతా మువ్వన్నెల జెండా రెపరెపలతో సందడిగా మారింది.

ఈ సందర్భంగా 'మాటా' వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ గనగోని ప్రవాసీయులకు, భారతీయులందరికీ 77వ భారత స్వాతంత్ర్య శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రవాసీయులు మాతృభూమి రుణం తీర్చుకుందామంటూ పిలుపునిచ్చారు. 'మాటా' యూఎస్‌ఏ - 'మాటా' ఇండియా.. ఇలా రెండు చోట్ల తమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. స్వాతంత్ర్య వేడుకల్లో 'మాటా' ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కిరణ్ దుద్దగి, కోశాధికారి గంగాధర్ వుప్పల, ఐవీపీ శ్రీధర్ గుడాల, ఆర్‌వీపీ మల్లిక్ రెడ్డి, ఎస్సీ రంగ మాడిశెట్టి, ఆర్‌వీపీ కృష్ణ సిద్దాడ.. తదితరులు పాల్గొన్నారు.

# మయన్మార్‌లో కొండచెరియలు విరిగిపడి 25 మంది మృతి

**- 39 మంది గల్లంతయ్యారు -**



యాంగోన్: ఉత్తర మయన్మార్‌లోని కచిన్‌లో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో కనీసం 25 మంది మరణించారు. ఈ ఘటనలో 39 మంది గల్లంతయ్యారని, 25 మృతదేహాలను వెలికితీసినట్లు రెస్క్యూ వర్కర్ తెలిపారు. కొండచరియలు విరిగిపడిన స్థలం జేడ్ లీఫ్ కంపెనీకి చెందినదని, అయితే వర్షాకాలంలో కురుస్తున్న వర్షాల కారణంగా కార్యకలాపాలు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.

# బందిపోట్ల దాడిలో 26 మంది నైజీరియా సైనికులు మృతి



అబుజా: నైజీరియా భద్రతా దళాలు, బందిపోట్లకు మధ్య జరిగిన భీకర పోరులో దాదాపు 26 మంది సైనికులు మృతి చెందారు. సెంట్రల్ నైజీరియాలో సైన్యాన్ని బందిపోట్లు ఉచ్చులోకి లాగి దాడి చేశారు. ఈ దాడి తాజాగా ఆదివారం రాత్రి చోటు చేసుకొంది. సోమవారం ఉదయం ఇక్కడి క్షతగాత్రులను కాపాడేందుకు వచ్చిన హెలికాప్టర్‌ను కూడా బందిపోట్లు కూల్చినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఇప్పటి వరకు జరిగిన ఈ పోరులో 26 మంది మృతి చెందినట్లు భావిస్తున్నారు. జుంగేరు టిగెనా హైవే వద్ద జరిగిన ఈ దాడిలో మొత్తం ముగ్గురు ఆఫీసర్లు సహా 23 మంది సైనికులు, ముగ్గురు పౌరులు మృతి చెందారు. మరో ఎనిమిది మంది సైనికులు గాయపడ్డారు. ఈ ఘటనపై అధికారులు మాట్లాడుతూ... మొదట11 మంది చనిపోగా, మరో 8 మంది గాయపడ్డారు. వారికి సహాయంగా ఎంఐ 171 హెలికాప్టర్ వెళ్లింది. మృతదేహాలు, క్షతగాత్రులను తీసుకొని జుంగేరు ప్రాథమిక పాఠశాల ఆవరణ నుంచి బయల్దేరి వస్తుండగా షిరోరో వద్ద అది కూలిపోవడంతో అక్కడి వారితో కమ్యూనికేషన్లను కోల్పోయాము అని అధికారి వెల్లడించారు. నైజీరియాలోని వాయువ్య ప్రాంతంలో బందిపోట్ల దాడులు జరగని రోజు ఉండదు. ఈ గ్యాంగులు పాఠశాలపై దాడులు చేయడం, గ్రామాలపై పడి దోచుకోవడం ఇక్కడ నిత్య కృత్యం. వీరికి అడ్డు వస్తే ఇళ్లను దహనం కూడా చేసేస్తారు.

# రష్యాలో గ్యాస్ స్టేషన్‌లో పేలుడు.. 35 మంది మృతి



మాస్కో: రష్యా దక్షిణ ప్రాంతంలోని డాగేస్తాన్‌లోని ఓ గ్యాస్ స్టేషన్‌లో మంగళవారం తెల్లవారుజామున భారీ పేలుడు సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు సహా 35 మంది పైగా మరణించారు. మరో 100 మంది గాయాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మంగళ వారం ఉదయం 6.00 గంటల సమయంలో ఈ పేలుడు సంభవించిందని అధికారులు తెలిపారు. గ్యాస్ స్టేషన్ పేలుడుకు ముందుగా దానికి ఎదురుగా ఉన్న కార్ల సర్వీసింగ్ సెంటర్‌లో పేలుడు సంభవించిందని, ఆ మంటలు చుట్టూ 600 మీటర్ల పరిధి వరకు విస్తరించాయని, ఆ క్రమంలోనే గ్యాస్ స్టేషన్‌కు మంటలు అంటుకుని ఇంధన ట్యాంకులు పేలిపోయాయని వారు చెప్పారు. గ్యాస్ స్టేషన్‌లోని మొత్తం 8 ఇంధన ట్యాంకుల్లో 2 ట్యాంకులు పేలిపోయాయన్నారు. విపరీతమైన వేడి కారణంగా మళ్లీ పేలుళ్లు సంభవించే ప్రమాదం ఉండటంతో స్థానికులను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ అగ్ని ప్రమాదంలో పలు కార్లు కాలి బూడిదయ్యాయి. ఓ భారీ అంతస్థుల భవనం దగ్ధమైనట్లు సమాచారం తెలుస్తోంది. 600 చదరపు మీటర్ల మేర విస్తరించిన మంటలను అపడానికి అగ్నిమాపక సిబ్బంది మొత్తం 260 ఫైరింజన్లతో సహాయక చర్యలు చేపట్టారు.

# పశ్చిమ ఉక్రెయిన్‌లో రష్యా వైమానిక దాడుల్లో ముగ్గురు మృతి

కైవ్: ఉక్రెయిన్‌లోని పశ్చిమ ప్రాంతంలో మంగళవారం రష్యా వైమానిక దాడుల్లో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పదుల సంఖ్యలో జనంగాయపడ్డారని ఉక్రేనియన్ అధికారులు తెలిపారు. ఫిబ్రవరి, 2022 తర్వాత ఎల్వివ్ ప్రాంతంపై జరిగిన అతిపెద్ద వైమానిక దాడి ఇదేనని స్థానిక మీడియా పేర్కొంది. ఎల్వివ్ ప్రాంతంలో 15 మంది గాయపడ్డారని గవర్నర్ మాక్సిమ్ కోజిట్స్కి తెలిపారు. ఆరు క్షిపణులు ప్రాంతీయ రాజధాని చుట్టుపక్కల డజన్ల కొద్దీ భవనాలను, కిండర్ గార్టెన్ ప్లేగ్రౌండ్‌ను ధ్వంసం చేశాయి. ఎల్వివ్ నగరం జూలై వరకు రష్యా వైమానిక దాడుల నుండి చాలా వరకు తప్పించుకుంది. మంగళవారం నాటి దాడుల్లో మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో పాఠశాలలు, ఆసుపత్రితో సహా పౌర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని, ఇందులో కనీసం 28 క్రూయిజ్ క్షిపణులు పాల్గొన్నాయని వైమానిక దళం తెలిపింది. పదహారు క్షిపణులను కూల్చివేసినట్లు వైమానిక దళం తెలిపింది.

# జపాన్‌లో తుఫాన్ బీభత్సం

**2లక్షల మంది సురక్ష ప్రాంతాలకు తరలింపు - 500 పైగా విమానాల రద్దు**





మంగళవారం జపాన్‌లోని ప్రధాన ద్వీపం హెూన్షు లోని తీర ప్రాంతాల్లో బలమైన గాలులు, భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమయింది. సెంట్రల్, వెస్టన్ రీజియన్లలో "అగస్టు నెలలో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయిందని జపాన్ వాతావరణ శాఖ తెలిపింది.

15,600 గృహాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. క్యోటోలో పాదచారుల వంతెనలో కొంత భాగం కొట్టుకుపోయింది. 240 జపాన్ ఎయిర్‌లైన్ సర్వీసులు, ఏఎన్ఏ కు చెందిన 313, ప్రత్యేకించి ఒసాకాకు సేవలు అందిస్తున్న వాటితో సహా వందలాది విమానాలతో పాటు ఎక్స్‌ప్రెస్ బుల్లెట్ రైళు నిలిపివేయబడ్డాయి. ఒసాకా బేలోని కృత్రిమ ద్వీపంలో ఉన్న కన్సాయ్ విమానాశ్రయంలో దాదాపు 650 మంది ప్రయాణీకులు రాత్రి ఉండిపోవలసి వచ్చింది. స్థానిక ప్రభుత్వాలు 237,000 కంటే ఎక్కువ మంది నివాసితులకు సురక్షిత ప్రాంతాలు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.